కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక : 07 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఏప్రిల్ 20, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

## అభివృద్ధిలో ప్రపంచంతోనే
# తెలంగాణ పోటీ

**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో

వివరాలు 2లో

## సమతుల ఆహారంతో పాటు, తగిన
# వ్యాయామంతోనే ఆరోగ్యం

- ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష
- వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా




**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):**సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారిం చాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను.

వివరాలు 2లో

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి
# చదివిస్తోంది

- అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు



**సిద్దిపేట,19(తెలుగు వెలుగు):** ముక్కు పచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి..

వివరాలు 2లో



## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

- బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు

**భువనేశ్వర్,19(తెలుగు వెలుగు):** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల

వివరాలు 2లో

## చర్యలు అందరిపైనా..
# తనపైనేనా..

- మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్



**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా

వివరాలు 2లో



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

- ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):**తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి

వివరాలు 2లో

# మరోమారు హైడ్రా దూకుడు

- ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు



**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను

వివరాలు 2లో

## ధాన్యం ఉత్పత్తిపై
# తలోమాట!

- 127 లక్షల టన్నుల ఉత్పత్తి అన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- 137 లక్షల టన్నులంటున్న పౌరసరఫరాల శాఖ
- కొనుగోళ్లలో కోతకే తేడాలా అన్న అనుమానాలు



**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):** యాసంగి ధాన్యం ఉత్పత్తిపై మంత్రి ఉత్తమ్ ఒక మాట చెప్తుంటే.. పౌరసరఫరాలశాఖ మరో మాట చెప్తున్నది. సివిల్‌సైప్లై భవన్‌లో శనివారం ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. ఈ యాసంగిలో 127.50 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. పౌరసరఫరాల శాఖ మాత్రం ఈ సీజన్‌లో 137.10 లక్షల టన్నుల దిగుబడిని అంచనా వేస్తున్నట్టు పేర్కొంది.

వివరాలు 2లో

## అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించా ల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణ కు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

## చర్యలు అందరిపైనా..తనపైనేనా..

(మొదటి పేజీ తరువాయి)

సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## హిందీ జబర్ధస్తీ కుదరదు: ఉద్ధవ్

**ముంబయి:** మహారాష్ట్రంలో హిందీని బలవంతంగా రుద్దడాన్ని సహించేది లేదు. అనుమతించేది లేదని శివసేన (యు) నేత బాలాసాహెబ్ థాకరే కేంద్రాన్ని హెచ్చరించారు. మహారాష్ట్రలోని ప్రభుత్వం ఇటీవలే 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ విద్యార్థులకు తప్పనిసరి మూడో లాంగ్వేజ్‌గా చేసింది. దీనిపై ఉద్ధవ్ స్పందించారు. స్థానికంగా ఆయన భారతీయ కామ్‌గార్ సేన కార్యక్రమంలో శనివారం మాట్లాడారు. ఉద్ధవ్ పార్టీకి ఇది వర్కర్ల విభాగంగా ఉంది. తమకు హిందీ అంటే అయిష్టత లేదని, అయితే హిందీని బలవంతం చేయడానికి తాము వ్యతిరేకమని , మరాఠాకే ప్రాధాన్యత ఉండాలని స్పష్టం చేశారు.



## సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చో బెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమ య్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవిం చండి.. ఇవాల్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ధాన్యం ఉత్పత్తిపై తలోమాట!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, అధికారుల మధ్య ఏకంగా 10 లక్షల టన్నుల ధాన్యం తేడా ఉండటం గమనార్హం. ధాన్యం కొనుగోళ్లలో కోత పెట్టేందుకే దిగుబడిని తక్కువగా అంచనా వేస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రికార్డ్‌స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని పేరొన్నారు. ఇందుకు తగ్గట్టుగానే మొత్తం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఈ సంవత్సరం వానకాలం, యాసంగి సీజన్‌లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని చెప్పారు.శుక్రవారం నాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో 2.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సిద్ధంగా ఉందని చెప్పారు. 8,329 కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించగా, ఇప్పటికే 7,337 కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. 17.5 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి, 8.05 కోట్లు పాతవి ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.

## ప్రజలకు అండగా గులాబీ జెండా

- సన్నాహక సమావేశంలో నిరంజన్ రెడ్డి

**జోగులాంబ ,ఏప్రిల్19(తెలుగు వెలుగు):** ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకొంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్‌లోజరిగే రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణలో భాగంగా శనివారం కేటి దొడ్డి మండలం పా గుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు-చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి గులాబీ జాతరకు దండుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు- నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు-పడ్డారని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు- కోసం పదవులను సైతం లెక్కచేయక చావు దాక వెళ్లి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. ?కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిఈపారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్ఎస్ అవసరం ప్రస్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. ఉమిత్యాల తండాకు చెందిన కొంతమంది యువకులు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాయకులు బాస్ హనుమంతు నాయుడు, నాగరిదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య ,చక్రధరరావు, శ్రీరాములు , మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు

- టారీఫ్ విధింపుల దశలో అత్యంత కీలకం
- ట్రంప్ దెబ్బ నుంచి ఉపశమనానికి దారి
- డీల్ ఖరారుకు అగర్వాల్ బృందం కసరత్తు



**న్యూఢిల్లీ,19(తెలుగు వెలుగు):** భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతాయి. ట్రంప్ భారీ స్థాయి సుంకాలు , ప్రపంచవ్యాప్త వాణిజ్య ప్రచ్ఛన్న పోరు దశలో ఇరుదేశాల మధ్య సంప్రదింపులు కీలక పరిణామం అయ్యాయి. ట్రంప్ 2 దశలో కూడా అమెరికా భారతదేశంతో పటిష్ట వాణిజ్య బంధానికి ఉత్సాహం చూపుతోంది. ఇప్పటికే అమెరికా ఈ దిశలో భారత్‌తో వాణిజ్య ఒప్పంద సంబంధిత నియమ నిబంధనలు ( టిఎంఆర్) ఖరారుకు సిద్ధం అవుతోంది. ం ఇందులో భాగంగా టారిఫ్‌లు, నాన్ టారీఫ్ విషయాలు, కస్టమ్స్ సరళీకృతం వంటి పలు అంశాలతో మొత్త 19 అధ్యాయాల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

- మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
- ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
- సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి



**హైదరాబాద్,ఏప్రిల్19(తెలుగు వెలుగు):** సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

## కేంద్రమంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారు

- త్యాగాల గాంధీ కుటుంబం మీద బండి సంజయ్
- చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,ఏప్రిల్19(తెలుగు వెలుగు):** త్యాగాల గాంధీ కుటుంబం మీద బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రమంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు. దేశం కోసం త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబా నిదని, ఆ కుటుంబాన్ని పట్టుకొని డూప్లికేట్ గాంధీ కుటుంబం అని కామెంట్ చేయడం దారుణమ న్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశం కోసం నెహ్రూ జైలుకు వెళ్లారని, తన ఆస్తి అంతా ధారపోశారని, ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని ఆయన అన్నారు.రాజీవ్ గాంధీ దేశం కోసం బలిదానం అయ్యారని, సోనియా గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారని, రాహుల్ గాంధీ నిస్వార్థంగా దేశం కోసం పనిచేస్తున్నారని, బిజెపి నాయకులు ఈ దేశం కోసం చేసింది ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఒక్క బిజెపి నాయకుడిని బండి సంజయ్ చూపించాలని, దేశం పేరు చెప్పుకొని బతకడం తప్ప బిజెపి చేసింది ఏమిటనీ ఆయన ప్రశ్నించారు. అసలు ఈ దేశంలో ఇప్పుడున్నది నకిలీ బిజెపి అని ఆయన ఆరోపించారు. వాజపేయి, ఎల్ కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లతోనే అసలు బిజెపి పోయిందని, నకిలీ బిజెపిలో ఇప్పుడున్నదంతా నకిలీ నాయకులేనని ఆయన పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అల్లర్లు జరిగే అవకాశం ఉంటే కేంద్రమంత్రిగా ఆయనే ముందు అధికారికంగా సమాచారం ఇవ్వాలన్నారు. మజ్లీస్‌ను బూచీగా చూపించి ఇంకెంత కాలం బ్రతుకుతారని ఆయన ప్రశ్నించారు. సోనియా గాంధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ ముందుకు వెళు తోందని, 400 సీట్లు గెలుస్తామని హడావుడి చేసిన బిజెపి కేవలం 240 సీట్లకు పరిమితం అయ్యిందని ఆయన పేర్కొన్నారు.



## అన్నా నాకు మీ సలహాలు సూచనలు కావాలి



**షాద్ నగర్:** 8వ వార్డు పర్యటనలో భాగంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు ప్రముఖ కవి రచయిత వంగూరు గంగిరెడ్డి సార్ ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి మున్సిపల్ అభివృద్ధిపై మీ సలహాలు సూచనలు ఇవ్వండి అని అడిగారు. ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ ఎన్నికైన తర్వాత వంగూరి గంగిరెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలనుండి వచ్చిన వివిధ అంశాలను ప్రజా ఎజెండాగా రూపొందించి ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగింది.అంశాలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వస్తున్న నేపథ్యంలో ఇక ముందు షాద్ నగర్ మునిసి పాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సం కల్పంతో వారి సహకారం కావాలని ప్రత్యేకంగా కలిసి కోరడం జరిగింది. అందుకుగాను గంగిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ షాద్ నగర్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు







ఈరోజు గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని పటాన్చెరు నియోజకవర్గం అన్ని సంఘాల పాస్టర్లు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ఆర్.సి.పురం సండే మార్కెట్ లో జెండా ఊపి ప్రారంభించిన పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.రన్ ఫర్ జీసస్ కార్యక్రమం తెల్లాపూర్ నుండి ఓల్డ్ MIG, LIG, ఆర్.సి.పురం సండే మార్కెట్ మీదుగా పటాన్చెరు మైత్రి గ్రౌండ్స్ వరకు నిర్వహించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,పాస్టర్లు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎం ఏ ఇంగ్లీష్ విద్యార్థుల ప్రతిభ



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల నందు ఆంగ్ల శాఖవారు 16న కైరో – 2025 పేరుతో జరిపిన లిటరరీ ఫెస్ట్ లో చైతన్యపురి లో ఉన్న ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల కు చెందిన ఎంఏ ఇంగ్లీష్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు" పెర్ఫార్మింగ్ ఎ టెక్స్ట్"అనే పోటీలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి బహుమతిని విశాల, దివ్య, అంజలీదేవిలు గెలుచుకున్నారు. అలాగే "లిటరరీ మీమ్' 'అనే పోటీలో మొదటి బహుమతిని రిచ, రెండవ బహుమతిని సంధ్య లు గెలుచుకున్నారు. వీరిని ప్రోత్సహించిన కళాశాల అధ్యాపకులను, గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ రాధిక, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి పద్మమ్మ లు కొనియాడారు.

## రాజ్ కసిరెడ్డికే అన్నీ తెలుసని చెప్పా: విజయసాయిరెడ్డి



సీఐడీ ఎదుట హాజరైన విజయసాయిరెడ్డి అన్నీ విషయాలు రాజ్ కసిరెడ్డికే తెలుసని చెప్పారు. ఈ విషయాన్ని ఆయనే చెప్పారు. లిక్కర్ పాలసీపై తన ఇంట్లో రెండు సమావేశాలు జరిగాయని సీఐడీ వాళ్లు చెబితే నిజమేనని అంగీకరించారు. ఆ సమావేశాల్లో రాజ్ కసిరెడ్డి, మిథున్ రెడ్డి కూడా పాల్గొన్నారని విజయసాయిరెడ్డి చెప్పారు. కానీ లంచాలు.. మద్యం తయారీ.. వాటాల గురించి మాత్రం తనకమీ తెలియదని చెప్పారట. అలాగే ఇతర ఏ ప్రశ్న అడిగినా అదే చెప్పారు. బిగ్ బాస్ ఉన్నారో లేదో.. రాజ్ కసిరెడ్డి వసూళ్లు చేసి ఎవరికి ఇచ్చారో తనకు తెలియదని చెప్పారు. మూడు గంటల పాటు సీఐడీ విజయసాయిరెడ్డిని ప్రశ్నించింది. ఇందులో ఆయన అల్లుడి కంపెనీ లావాదేవీల అంశాన్ని కూడా ప్రశ్నిస్తే.. అవి తాను అరబిందో నుంచి రాజ్ కసిరెడ్డి కంపెనీలకు వంద కోట్లు ఇప్పించిన అప్పులని చెప్పారు. అందులో నిజం ఎంత ఉందో ఆయనకే తెలియాలి.అయితే మీడియా ఏ అంశాలకు ప్రాధాన్యం ఇస్తుందో తెలుసు కాబట్టి సీఐడీ విచారణ తర్వాత విజయసాయిరెడ్డి వాటి గురించే మాట్లాడారు. రాజ్ కసిరెడ్డి మోసం చేశాడని .. ఆయన తెలివైన క్రిమినల్ అని చెప్పుకొచ్చారు. తనను ఘోరంగా మోసం చేశాడని.. ఆయనను నమ్మి తాను మోసపోయానని చెప్పుకొచ్చారు. రాజ్ కసిరెడ్డిని ప్రోత్సహించి తప్పు చేశానని పార్టీలో వాళ్లే ఆయనను పరిచయం చేశారన్నారు. రాజ్ కసిరెడ్డితో ఆర్థిక లావాదేవీలు అప్పులే అని వాదించడానికి విజయసాయిరెడ్డి ప్రయత్నించారు. పనిలో పనిగా ఆయన రాజకీయాలనూ ప్రస్తావించారు.సాక్షి పత్రికను పెట్టించింది తానేనని ఇప్పుడు తన పై తప్పుడు కథనాలు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీలో చేరి రాజ్యసభకు వెళ్లబోతున్నట్లుగా సాక్షిలో ప్రచారం చేస్తున్నారనని.. తాను వ్యవసాయం చేసుకుంటా..ఇంకేదైనా చేసుకుంటా.. సాక్షికెందుకని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ తాను రాజ్యసభ సీటివ్వాలని ఎవర్నీ అడగలేదన్నారు. ప్రజలు కోరితే రాజకీయాల్లోకి వస్తానని చెప్పుకొచ్చారు. పనిలో పనిగా కోటరీపైనా వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధికారంలో లేనప్పుడు అన్నీ తానే చూసుకుని రెండో స్థానంలో ఉంటే.. అధికారంలోకి వచ్చాక రెండు వేలో స్థానానికిపోయానన్నారు. కోటరీ అవమానాల వల్లే తాను పార్టీని వీడానని చెప్పుకొచ్చారు.రాజ్ కసిరెడ్డి తెలివైన క్రిమినల్ అవునో కాదో కానీ విజయసాయిరెడ్డి మాత్రం డబుల్ గేమ్ చాలా సేఫ్ గా ప్లే చేస్తున్నారని ఆయన తీరును బట్టి అంచనా వేయవచ్చు. ఆయన జగన్ పై ఈగ వాలనీయడం లేదు.. కానీ రాజ్ కసిరెడ్డిని బలి చేయడానికి పూర్తి స్థాయి స్టఫ్ ఇస్తున్నారు. ఆయనది మామూలు తెలివి కాదని రాజకీయవర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. రాజ్ కసిరెడ్డిని ముందు పెట్టి దోచుకున్న వాళ్లు ఇప్పుడు ఆయనను బలి చేయడానికి పక్కా ప్లాన్ తో ఉన్నారని విజయసాయిరెడ్డి వ్యవహారంతో తేలిపోతోందని అనుమానిస్తున్నారు.

## ఘనంగా బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు...


- **ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్...**
- **వడ్డేపల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ ప్రాంత సీనియర్ నాయకులు దివంగత నేత వడ్డేపల్లి నర్సింగ్ రావు తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద అభిమానులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ పాల్గొని రాజేశ్వరరావుని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేయించారు. పాత్రికేయ (జర్నలిస్ట్) మిత్రుల కోసం వడ్డేపల్లి రాజేశ్వరరావు పెద్ద మనసు చేసుకొని జర్నలిస్టుల సంక్షేమ నిధికి కోటి రూపాయలు ప్రకటించి తన పుట్టినరోజు సందర్భంగా 25 లక్షల రూపాయలు చెక్కు ఈటల రాజేందర్ చేతుల మీదుగా జర్నలిస్టు మిత్రులకు రాజేశ్వరరావు అందజేశారు.రాజేశ్వరరావు జన్మదిన పురస్కరించుకొని కూకట్పల్లి స్వచ్ఛభారత్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. అమోర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్ష, రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేటువంటి దాతలను అభినందించారు. టైలరింగ్ లో శిక్షణ పొందినటువంటి పేద మధ్యతరగతి నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లను ఈటల రాజేందర్ చేతుల మీదుగా మహిళలకు రాజేశ్వరరావు అందజేశారు. విద్యార్థులకు పేద మహిళలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ నాయకుడిగా అందరివాడుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని,ఆ భగవంతుడు రాజేశ్వరరావుకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. పలు కుల సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, జిహెచ్ఎంసి సిబ్బంది, విఎన్ఆర్ మరియు విఆర్ఆర్ అభిమాన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కల సేమియా వ్యాధి చిన్నారులకు రక్తదాన శిబిరం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని మాధవరం నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని రక్తదానం చేసిన దాతలకి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.అనంతరం కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగాన్ని ఇలాంటి కార్యక్రమం చేపట్టి దాదాపు 4000 యూనిట్లను సేకరించి తలసేమియా వ్యాధి చిన్నారులను ఆదుకున్నందుకు వారిని అభినందిస్తూ ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ కాపర్తి నాగరాజు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నవీన్, అజిత్, శివ, కట్టా రవి పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా 'రన్ ఫర్ జీసస్' ర్యాలీకి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాదిరి ప్రిథ్వీరాజ్ గారు జెండా ఊపి ప్రారంభించారు







**పటాన్‌చెరు:** గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని, శనివారం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో 'రన్ ఫర్ జీసస్' పేరుతో ద్విచక్ర వాహనాల ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాదిరి ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ – "ప్రభువైన యేసు క్రీస్తు ప్రేమ, క్షమ, సేవ, సహనం వంటి జీవన విలువలను ప్రపంచానికి బోధించారు. గుడ్ ఫ్రైడే అనేది ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకునే పవిత్రమైన రోజు. మానవాళి పాపాలను పరిహరించేందుకు క్రీస్తు తన ప్రాణాలను అర్పించిన సంఘటన, ప్రేమతో కూడిన జీవితానికి సూచికగా నిలుస్తుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గారు, దినాకర్ గారు, నరేష్ గారు, జీవన్ గారు, జాన్ గారు తదితర క్రిస్టియన్ సోదరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- **భక్తులకు అన్నదానం చేసిన అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్, హైమావతి దంపతులు**



**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ హైమావతి దంపతులు మరియు వారి కుమారుడు నితీష్ గౌడ్ కుమార్తె కీర్తి గౌడ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన మధుసూదన్ గౌడ్ హైమావతి దంపతులను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బూర్గుల గ్రామానికి చెందిన పుల్లని శ్రీకాంత్ దేవాలయ అభివృద్ధికి 1110 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, వెంకటేష్ గౌడ్, జనార్ధన్ గౌడ్, సుదర్శన్ గౌడ్, సురేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, జి సతీష్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిబిఆర్ విద్యార్థుల ప్రతిభ









**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** జెఈఈ మెయిన్స్ 2025 ఏప్రియల్ ఫలితాల్లో నియోజకవర్గ కేంద్రం అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ఆధిక్యతను చాటారని ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి తెలిపారు.శనివారం విడుదలైన జెఈఈ మెయిన్స్ లో ఎం సునీల్ బాబు ఆల్ ఇండియా 208వ ర్యాంకు ,ఏ రామంజి 4053,ఎస్ భవాని 10799, బి వంశీకృష్ణ 22095, సత్తి విజయశ్రీ 31595, పిజి శ్రీనివాసరెడ్డి 37836, పోతంశెట్టి హర్షిత 38335,సత్తి మృదుల అమృత 38353,డి అమ్ములు54054, ఎస్ నాగబాబు72010, వి మణికంఠ50794, సిహెచ్ శ్రావణ్ కుమార్ 81599 ర్యాంకులు సాధించి జేఈఈ అడ్వాన్స్ కు క్వాలిఫై అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్వామి చెప్పారు.ర్యాంకు సాధించిన విద్యార్థులను జిబిఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు),డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి,డైరెక్టర్లు బి రత్నారెడ్డి,గొలుగూరి జగన్నాథరెడ్డి, డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాథ రెడ్డి, మల్లిడి ఉమా వెంకటరెడ్డి, స్కూల్స్ డీన్ జి హరిప్రసాద్ అభినందించారు.

# కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం...
- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చదవాలి...



**తెలుగు వెలుగు ఎర్గట్ల:** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలంలోని తోర్తి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో ఉపాధి హామీ పనిచేస్తున్నటువంటి శ్రామికులందరినీ కలిసి వారి పిల్లల్ని మా పాఠశాలకు పంపాల్సిందిగా కోరడానికి వారి వద్దకు వెళ్లి ఆ పాఠశాలలో ఉన్నటువంటి అనేక అంశాల్ని వాళ్ళ ముందు ఉంచి వారిని మా పాఠశాలను సంరక్షించుకోవడానికి వారు చేయుత నివ్వాల్సిందిగా వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ మరియు అందరు ఉపాధ్యాయ మిత్రులు ఈ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఉపాధి హామీ సోదరులు సోదరీమణులని పాఠశాలకు వారి పిల్లల్ని బడిలోకి విద్యార్థులను పంపించి సహకరించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ విషయాన్ని మీరు మా పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంఖ్యను పెంపొందించుకునే విధంగా సహకరిస్తూ విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా చూడాలని బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం అక్కడి ప్రజలు పాల్గొన్నారు.

# ఈ వేస్ట్ సేకరణ కౌంటర్లు పరిశీలన

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి, రామేశ్వరం, గొల్లల మామిడాడ లో ఈ వేస్ట్ సేకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఈ వేస్ట్ సేకరించడం జరిగింది. శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఫ్రిడ్జ్, ఫ్యాన్లు, టీవీ, అలారం,గడియారం వేస్ట్ భాగాలను(ఈ వేస్ట్) ప్రత్యేకంగా సేకరించారు.ఈ సందర్భంగా ఈ వేస్ట్ ప్రత్యేక కౌంటర్లను ఎంపీడీవో కొవ్వూరి నరేంద్ర రెడ్డి, తహసిల్దార్ సీతాపతి రావు, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి పరిశీలించి కార్యదర్శులను, సిబ్బందిని అభినందించారు.



# భారత రాష్ట్ర సమితి రజతోత్సవా బహిరంగ సభను విజయవంతం చేయండి

- నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి







**జిన్నారం:** భారత్ రాష్ట్ర సమితి రాజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినెటర్ ఆదర్శ్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.శనివారం గడ్డపోతారం పిలిగిల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిన్నారం మండలం మరియు బొల్లారం మునిసిపాలిటీ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జండా ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలా 27వ తేదీన వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కార్యకర్తలు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో రోబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.నాయకులు కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో పని చేయాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని కేసీఆర్ గారు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.27వ తేదీన జరిగే బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన సూచించారు. బిఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి,వెంకటేశం గౌడ్,సోమి రెడ్డి,తొంట అంజయ్య,పృథివి రాజ్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రకాశం చారి,మణిక్ యాదవ్,తాజా మాజీ సర్పంచుల,మాజీ ఎంపీటీసీలు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబర్‌గా కలకోట్ల నిర్మల జ్యోతి ఏకగ్రీవ ఎన్నిక

- సీనియర్ ఈసీ మెంబర్ కలకోట్ల నిర్మల జ్యోతికి అభినందన వెల్లువలు



**హనుమకొండ, ఏప్రిల్ 19(తెలుగు వెలుగు):** ఇటీవల జరిగిన వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో.. వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబెర్ గా కలకోట్ల నిర్మల జ్యోతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబర్ గా ఎన్నికైన కలకోట్ల నిర్మల జ్యోతిని వరంగల్ బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా నిర్మల జ్యోతి మాట్లాడుతూ.. నన్ను గుర్తించి, వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను సీనియర్ ఈసీ మెంబర్ గా ఎన్నుకున్నందుకు వరంగల్ బార్ అసోసియేషన్ కు, అధ్యక్ష, కార్యదర్శులకు, అసోసియేషన్ టీంకు, తాజా మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ కు తోటి మహిళ న్యాయవాదులకు, ఎం ఎల్ ఎఫ్ న్యాయవాదులకు, అదేవిధంగా శనివారం హనుమకొండ జడ్పీ హాల్ లో ఎస్సీ, ఎస్టీ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తనను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులను, ఎం ఎల్ ఎఫ్ సీనియర్, జూనియర్ న్యాయవాదులకు వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ కు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు, వందనాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఎన్నికతో తనపై మరింత బాధ్యత పెంచిందని, వరంగల్ బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నిర్మల జ్యోతి పేర్కొన్నారు.

# విద్యా విధానంలో మార్పు రావాల్సి ఉంది: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉపాధి కోసమే విద్య అనే పరిస్థితి నేడు నెలకొందని మనిషి వృత్తి, ప్రవృత్తిలో,మానవుని ఆలోచన విధానంలో మార్పు రావలసి ఉందని ఇవన్నీ కావాలంటే విద్యా విధానంలో మార్పు రావాల్సి ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం పెదపూడి ఎంపీపీ స్కూల్ హెచ్ఎం కర్రి ఆదిరెడ్డి పదవీ విరమణ సందర్భంగా గొల్లల మామిడాడ ఏ ఆర్ సి ఫంక్షన్ హాల్లో ఆదిరెడ్డి అనంత పద్మనాభ లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాదాలపై అవగాహన





**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఏరియా ఆసుపత్రి ఆవరణలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ ఆఫీసర్ జె శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి శనివారం అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలను ప్రత్యక్షంగా చూపించి ఫైర్ ఆఫీసర్ జె శ్రీనివాసరెడ్డి, సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నేత శరత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శరత్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం శరత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్. రాజశేఖర్ రెడ్డి. రాదే శ్యామ్. నాగేశ్వరరావు. సత్య ప్రకాష్ .లక్ష్మణ్. చిక్కం వంశీ. అనిల్. పాతూరు గోపి. రాజేష్ రాయ్. సాయి శ్రీనివాస్. ప్రభాకర్. దినేష్. మోజెస్. రావెల్. నాని.సురేష్. రెడ్డి. దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ సభకు కార్యకర్తలను లక్ష టార్గెట్ ...!?

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** టిఆర్ఎస్ పార్టీ ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న సభకు శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి లక్ష మంది కార్యకర్తలను తరలించేందుకు సన్నాక సమావేశం నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ శేర్లింగంపల్లి మాజీ కౌన్సిలర్ కొమ్మరిశెట్టి సాయిబాబా, వాళ్ల హరీష్ రావు, మాధవరం రంగారావు వెల్లడించారు. మిద్దెల మల్లారెడ్డి , శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆఫీస్ పెట్ డివిజన్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి డివిజన్ నుండి 5వేల మంది కార్యకర్తలను పోగుచేసే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలియపరిచారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి లక్షమంది కార్యకర్తలను తీసుకురావాలని కేటీఆర్ ఆదేశించారన్నారు. ఈ సమావేశానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఏ పార్టీ కూడా ఇంత పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వహించ లేదని అలాంటిది టిఆర్ఎస్ పార్టీ చేపట్టబోతుందని పేర్కొన్నారు ఈ సభ ప్రతి ఒక్కరికి కనువింపు కలిగే విధంగా ఉండబోతుందనరు. ఈ సన్నాక సమావేశంలో బివిఎస్ఎన్ కిరణ్ యాదవ్, శ్రీనివాసరావు, బాబు మోహన్ మల్లేష్, రవీందర్ రెడ్డి, జనార్దన్ గౌడ్, తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు

# కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి..!

- రాజకీయ వ్యూహాలలో పార్టీల నేతలు..
- ఎవరికి వారే.. రాజకీయ జోరే...
- షాద్ నగర్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి 14 నెలలు..
- జోరుగా.. హుషారుగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్..
- ఆధిపత్యం కోసం బీఆర్ఎస్ లో అంజయ్య నవీన్ రెడ్డిల అంతర్గత పోరు..?
- భాజాపాలో ఎవరికి వారే.. యమునా తీరే..
- సర్కారు పథకాలు సఫలీకృతం..
- అన్ని వర్గాలను సంతోషపెట్టే యత్నం..
- తనదైన ముద్ర వేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రయత్నం..
- ఇది షాద్ నగర్ అసెంబ్లీ రాజకీయం..









**షాద్ నగర్:** కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి.. ఆడితే ఆడాలిరా రఫ్ఫాడాలి.. రాజకీయాల్లో ప్రతి అగ్రనేత ఆలోచన ఇలాగే ఉంటుంది. సరైన సమయం కోసం వేచి చూసే ధోరణి కనిపిస్తుంది.. ప్రస్తుతం 14 నెలలు పూర్తి చేసుకున్న షాద్ నగర్ అసెంబ్లీ రాజకీయాల్లో ఇదే ధోరణి కనిపిస్తుంది. అధికారికంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అధికార పార్టీ వివిధ పథకాలతో, వర్గాల వారి ప్రయోజనాలతో ముందుకు సాగుతుండగా, మిగతా పార్టీలు నియోజకవర్గంలో తమ భవిష్యత్తును లిఖించుకునే పనిలో పడ్డారు. సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిలో పోటాపోటీగా ముందుకు సాగుతున్నారు. ఒక్కసారి 14 నెలల రాజకీయ ప్రస్థానంలో ఆయా పార్టీల అడుగులు, సాధించిన విజయాలను ఒక్కసారి నెమరు వేసుకుంటే..**స్పీడ్ పెంచిన కాంగ్ "రేస్"..** అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో మొదట వడివడిగా అడుగులు వేసిన కాంగ్రెస్ ప్రస్తుతం గేరు మార్చి స్పీడు పెంచింది. తొలి దశ నుంచే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిత్యం జనాలలో ఉంటూ వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు సేకరిస్తూ కనిపించినప్పటికీ పార్టీ పరమైన ఇబ్బందులు ఆయనను కూడా ఇబ్బంది పెట్టాయి. అయితే తొలి దశలో మహిళలకు ఉచిత బస్సు ద్వారా ఒక అడుగు ముందుకు వేసిన కాంగ్రెస్ సన్న బియ్యం పంపిణీ ద్వారా మరో అడుగు ముందుకు వేసి జనాల్లో తనదైన ముద్ర వేసింది. ఇవి కాకుండా ఇందిరమ్మ ఇల్లు, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కొనసాగింపు, రైతు భరోసా వంటి కార్యక్రమాల ద్వారా క్రమక్రమంగా జనాలలో ఉన్న వ్యతిరేకతను పోగొట్టుకుంది. ఇక తాజాగా రూ. 500 కే గ్యాస్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు మరింత గుర్తింపు వచ్చాయి. భూభారతి కార్యక్రమం కూడా కొంతమేరకు రైతులను పార్టీని నిలబెట్టింది. ఇక ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గ్రామాల్లో నిరంతరం తిరుగుతూ ఆయా పథకాలను అమలు చేయడమే కాకుండా స్వతహాగా 700 కోట్ల పైగా నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంకల్పించడం ద్వారా తనదైన ముద్ర వేశారు. ఇప్పటికే కమ్యూనిటీ ఆసుపత్రి, పలు గ్రామీణ రహదారులు, పాత జాతీయ రహదారి వంటివి పూర్తి కాగా, మిగతా పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఇక లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు అసెంబ్లీ హామీ, కొందరు మండల కేంద్రంలో ఏకీకృత పాఠశాల వంటివి ఎమ్మెల్యే వీర్లపల్లి సాధించిన ఘనకార్యాలుగా చెప్పవచ్చు. వీటి ద్వారా ఎమ్మెల్యే తనదైన ముద్ర వేసి అసెంబ్లీలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందడం విశేషం. మరోవైపు అన్ని వర్గాలను సంతోషపెట్టేలా ప్రభుత్వం చేపట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, లంబాడి భాషకు అధికారికత, ఎస్సీ వర్గీకరణ అమలు వంటి కార్యక్రమాలు కులాలవారీగా పార్టీకి గుర్తింపు తేవడం విశేషం. ఇక మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి కూడా పార్టీకి అదనపు బలంగా ఉండడంతో రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో తన బలాన్ని పెంచుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల వైపు కాంగ్రెస్ పరుగులు తీస్తుంది. గత 14 నెలలలో ఎమ్మెల్యే శంకర్ అన్ని వర్గాల ఆదరణను చురగొన్నారు. కాకపోతే వెలమ వర్గీయులను కించపరచడం ఒకటే ఈ మొత్తంలో ఆయనకు ఒక మైనస్ పాయింట్. **ఒక కారు.. రెండు గేర్లు ...** కాంగ్రెస్ కంచుకోటను కదిలించి పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో తన ప్రతిష్టను పెంచుకున్న బీఆర్ఎస్ కు ఆ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ప్రస్తుతం కష్టకాలం నడుస్తుంది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తన పది సంవత్సరాల కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి జనాల్లో తనదైన మార్క్ వేశారు. ఆయన ఇద్దరు కుమారులు వై. రవీందర్ యాదవ్, మురళి యాదవ్ లు ఆయనకు రాజకీయంగా అదనపు బలం. రాజకీయంగా ఎదుటి వాళ్లకు



అవకాశం ఇవ్వకుండా విమర్శలు చేస్తూ వెళ్లే కన్నా వేచిచూసే ధోరణి ఉత్తమం అన్నట్లుగా మాజీ ఎమ్మెల్యే గత 14 నెలలుగా రాజకీయాలను పట్టించుకోవడం మానేశారు. అయితే పార్టీ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వివాహ కార్యాలు, చావు సంతర్పణలు వంటివి మాత్రం తప్పనిసరిగా హాజరవుతూ జనాల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికీ పార్టీలో ఆయనది తిరుగులేని ప్రాధాన్యత. అయితే ఉన్నట్టుండి ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎన్. నవీన్ కుమార్ రెడ్డి రానున్న ఎన్నికలలో ఈయనకు పోటీగా మారే అవకాశం ఉందని ప్రచారం జరగడంతో పార్టీలో అంతర్లీనంగా వర్గ పోరు ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఒక గ్రూపులో ఉన్న వాళ్ళు మరో గ్రూపులోకి వెళ్లకుండా గ్రూపు రాజకీయాలు చేయడం పార్టీకి తలనొప్పిగా మారింది. అంజయ్య యాదవ్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. భవిష్యత్తులో పార్టీలో ఎలాంటి రాజకీయ మలుపులు ఉంటాయో అర్థం కాని పరిస్థితి. ఏది ఏమైనా కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇవ్వగలిగే సమర్థత ఉన్న పార్టీ మాత్రం బీఆర్ఎస్ ఒక్కటే. అయితే నవీన్ కుమార్ రెడ్డి చరిష్మా రోజురోజుకు పెంచుకుంటున్నారు. దీంతో ఎంజాయ్ వర్గంలో కొంత అలజడి కనిపిస్తుంది. కార్యక్రమాల్లో కలిసి చేయకుండా వేరువేరుగా కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి ముఖ్యంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పార్టీ అధినేతలు కేసీఆర్ మొదలుకొని కేటీఆర్ హరీష్ రావు కవిత తదితరులను నిత్యం ఎమ్మెల్సీగా ప్రసన్నం చేసుకుంటుండడంతో కొంత ఆయన రాజకీయంగా అనుకూలిస్తుంది. ఇక అంజయ్య యాదవ్ నవీన్ రెడ్డికి మధ్య అంతర్గత విభేదాలు కూడా చూపుతున్నాయని విషయాలను అక్కడక్కడ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. **కాషాయంలో కషాయం..** ఏ నియోజకవర్గంలోనైనా భారతీయ జనతా పార్టీకి ఒక ప్రత్యేక అభిమాన వర్గం ఉంటుంది. షాద్ నగర్ నియోజకవర్గం కూడా ఇందుకు అతీతం కాదు. అయినప్పటికీ పార్టీ ఉనికిలో మార్పు లేకపోవడానికి కారణం మంది ఎక్కువైతే మజ్జిగ పలచన అన్న రీతిలో పార్టీ వ్యవహారం ఉండడం. ఈ పార్టీలో గత ఎన్నికలలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని పక్కనపెట్టి అందెబాబయ్యను తెరమీదకి తేవడం, పివిఆర్ ను కనీసం బుజ్జగించే ప్రయత్నం చేయకపోవడంతో పార్టీ తీవ్రంగా నష్టపోయింది. ఫలితంగా పివిఆర్ 30 వేల ఓట్లకు పైగా సంపాదించగా, బిజెపి కేవలం 8 వేల పైచిలుకు పరిమితమైంది. ఇక ప్రస్తుతం కూడా పార్టీ పరిస్థితిలో ఏ మార్పు లేదు.గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి తర్వాత గత ఎన్నికల్లో అవకాశాన్ని కోల్పోయిన శ్రీవర్ధన్ రెడ్డి హైదరాబాదులో ఉంటూ తన కళాశాల వ్యవహారాలకు పరిమితమయ్యారనీ అంటున్నారు. గత ఎన్నికల్లో ఆర్థికంగా నష్టపోయిన పివిఆర్ కూడా సేవా కార్యక్రమాలకు స్వస్తి చెప్పి అప్పుడప్పుడు పార్టీ కార్యక్రమాలలో మెరుస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అందెబాబయ్య మాత్రం ఏవో ఒక కార్యక్రమాల ద్వారా జనాల్లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు. పివిఆర్ కు డీకే అరుణ మద్దతు పుష్కలంగా ఉంది. ప్రస్తుతం రానున్న ఎన్నికల కోసం ఎవరికి వారుగా వేర్వేరు ప్రయత్నాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. పార్టీలో నేతలు పెరిగినప్పటికీ ఎదుగు బొదుగు లేకపోవడానికి కారణం నాయకుల మధ్య సమన్వయం లేకపోవడమే. అదేవిధంగా వీరి మధ్య ఉన్న పోటీ కారణంగా ఈ ముగ్గురు నాయకులకు రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులుగా సేమ్ ఒకటే పదవిని కూడా బడా నాయకులు ఇచ్చారు. ఒకరికి ఎక్కువ తక్కువ అనకుండా అవే పదవులు కట్టబెట్టారు అంటే అర్థం చేసుకోవచ్చు. మరి వచ్చే ఎన్నికల నాటికి ఈ పార్టీ ఏ విధంగా యుద్ధానికి సిద్ధమవుతుందో చూడాలి. కాషాయంలోని ఈ చేదు కషాయాన్ని జీర్ణించుకుంటే పార్టీ బాగుపడుతుందని అంటున్నారు. **అంతా అతిథి నటులే..! ..** పైన ఉన్న మూడు పార్టీలను పక్కన పెడితే మిగతా పార్టీలన్నీ ఇక్కడ అంతంత మాత్రమే. ఆ పార్టీలలోని నాయకులు అతిథినటుల్లా అప్పుడప్పుడు వివిధ కార్యక్రమాలలో మెరుస్తుంటారు. కొన్ని పార్టీలు కాంగ్రెస్కు మద్దతుగా ఉండగా,ఇక్కడ ఎమ్మెల్యే శంకర్ కు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, భీశ్వ కిష్టయ్య, బక్కని నరసింహులు వంటి వారి సూచన సలహాలు అందుతున్నాయని అనుకుంటున్నారు. మరికొన్ని పార్టీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు వంటి జరిగినప్పుడు పోరాటాలు చేస్తుంటాయి. సిపిఎం, సిపిఐ, బిఎస్పి వంటి పార్టీల నేతలు కొంత మేరకు చురుకుగా కనిపించినా నేతలు, కార్యకర్తల సంఖ్య తక్కువగా ఉండడంతో మిగతా పార్టీలను శాసించే స్థాయిలో ఆయా పార్టీలు లేకపోవడం గమనార్హం. అయితే ప్రజా సమస్యలపై పోరాడడంలో ఈ పార్టీలు ముందు ఉండడం విశేషం.



# కోట్లాది రూపాయలు పేపర్ పై తప్ప అభివృద్ధిలో కనిపించలేదు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నిర్లక్ష్యం వీడి మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించండి
- కొత్తూరు మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం
- సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**షాద్ నగర్:** గత ప్రభుత్వం కోట్లది రూపాయలను పేపర్ పై చూపించింది తప్ప అభివృద్ధిలో కనిపించలేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం కొత్తూరు మున్సిపాలిటి బడ్జెట్ మరియు సాధారణ సర్వసభ్య సమావేశం సందర్భంగా హాజరై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు హాజరయ్యారు. నిర్లక్ష్యం వీడి కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. మున్సిపాలిటీ అభివృద్ధే ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసుకుందామని కోరారు. బేధాభిప్రాయాలకు తావు ఇవ్వకుండా కలిసి కట్టుగా మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరి అయినట్లు పేపర్ పై చూపించారు.. కానీ పనులను ఆచరణలో మాత్రం పెట్టలేదు అని బాహాటంగానే విమర్శించారు.అందరం కలిసి కొత్తూర్ మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేసుకోవటంలో భాగంగా మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ను తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి మున్సి పాలిటీ సిబ్బందిని సమనవయం చేస్తూ వార్డు ల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్ పాల్గొన్నారు.



# లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య

- షాద్ నగర్ లో వీడిన హత్య కేసు మిస్టరీ
- "జై బాలయ్య పచ్చబొట్టు" హత్య కేసులో పోలీసుల పురోగతి
- మీడియా సమావేశంలో ఇంచార్జ్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ వెల్లడి
- ఆరంఘర్ వద్ద నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న షాద్ నగర్ పోలీసులు
- సుపారి హత్య కేసులో ఒకరు అరెస్ట్ - ఒక కారు 3 సెల్ ఫోన్లు స్వాధీనం
- షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు దర్యాప్తు







**షాద్ నగర్ :** షాద్ నగర్లో లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో ఓ వ్యక్తిని సుపారి ఇచ్చి మరి దారుణంగా పొడిచి హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తి చేతిపై "జై బాలయ్య అనే పచ్చబొట్టు" తప్ప ఇతర వివరాలు కనిపించలేదు. ఈ కేసును సవాలుగా స్వీకరించిన షాద్ నగర్ పోలీసులు అనతి కాలంలోనే కేసు మిస్టరీని ఛేదించి ఫలితం రాబట్టారు. ఈ సుపరి హత్య కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఒక కారు మూడు మొబైల్స్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం శంషాబాద్ ఇంచార్జ్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు వివరాలను వెల్లడించారు.

**లెవెల్ విన్నర్స్ ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో..** ఏప్రిల్ 12వ తేదీన లింగారెడ్డిగూడెం శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో ఎన్హెచ్ 44 రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో గుర్తుతెలియని దాదాపు 30 సంవత్సరాల యువకుడు హత్యకు గురై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తి గొంతు కోసి కడుపులో కత్తిపోట్లతో దారుణంగా పొడిచి చంపారు. అతడి చేతి పై జై బాలయ్య అనే పచ్చబొట్టు ఉండడంతో కేసులో ప్రధానంగా సంచలనం రేకెత్తించింది. క్రైమ్ నెంబర్ 395/2025 అండర్ సెక్షన్ 103 బిఎన్ఎస్ ప్రకారం పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తి కాబట్టి పంచాయతీ కార్యదర్శి బుద్ధ ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో కిలారి సాయి రాహుల్ (23) హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు పరిధిలోని చిన్నదేవుల పురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ అతడి స్నేహితుడు అదే గ్రామానికి చెందిన శాఖమూరి వెంకటేష్ ప్రధాన సూత్రధారి. విన్నర్స్ ఆన్లైన్ క్యాసినో అనే ఆన్లైన్ బెట్టింగ్ ఆటను సాయి రాహుల్ కు చూపించి ఆడమని ప్రోత్సహిస్తాడు. 15 లక్షల రూపాయల వరకు రాహుల్ బెట్టింగ్లు కోల్పోతాడనీ పోలీసులు వెల్లడించారు. అయితే వెంకటేష్ తన వద్ద ఉన్న 3 లక్షల రూపాయలతో మళ్లీ బెట్టింగ్ ఆడగా ఓడిపోతాడని తెలిపారు. ఇట్టి డబ్బులు విషయంలో వెంకటేష్ సాయి రాహుల్ మధ్య ఘర్షణ జరుగుతుందనీ మృతుడు మీ డబ్బుల విషయమై ఇవ్వనని తేల్చి చెప్పగా సూరారం లో తన స్నేహితుడైన కార్ డ్రైవర్ సహాయంతో సాయి రాహుల్ ను చంపేందుకు కుత్బుల్లాపూర్ లో కత్తులు కొనుగోలు చేశారనీ వివరించారు. ఏప్రిల్ 12వ తేదీన రాత్రి పదిన్నర గంటల సమయంలో సాయి రాహుల్ను లింగారెడ్డిగూడెం నిర్మాణ ప్రదేశానికి పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించి రాహుల్ ను కత్తితో మెడపై కోసి కడుపులో చాతిలో పొడిచి దారుణంగా హత్య చేసి శవాన్ని అక్కడే పడేసి వెళ్లారని పోలీసులకు తెలిపారు. అద్దెకు తీసుకొచ్చిన కారు ఇతర బైక్ పై అందరూ ఎక్కడికి వారు అక్కడికి వెళ్లిపోయారు. నేరస్తులు బహదూర్ పల్లి గండిమైసమ్మ వద్ద ఉన్న సదరు వ్యక్తి వద్ద రాత్రికి ఆశ్రయం పొంది అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. ఇందులో 50 వేల రూపాయల చొప్పున ఇద్దరికీ ఇచ్చి ఆ తర్వాత రెండు లక్షల రూపాయలు ఇస్తానని వెంకటేష్ ఒప్పుకున్నాడు. అదేవిధంగా నేరస్తులకు 15 వేల రూపాయలు ఇచ్చేశారు.

**కేసులో పురోగతి..** కేసు చేదించిన విధానాన్ని ఇన్చార్జి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శరత్ తదితర సిబ్బంది కేసును పరిశోధించి ఫలితం సాధించినట్లు తెలిపారు. అడిషనల్ డిసిపి కె రామ్ కుమార్ ఇంచార్జ్ ఏసిపి హుస్సేన్ నాయుడు టెక్నికల్ సీఐ సంజయ్ కుమార్ అదేవిధంగా ఎస్ ఓ టి తదితర విభాగాల అధికారుల బృందం కేసు పురోగతికి సహకరించినట్లు అధికారి తెలిపారు వీరికి తగిన రివార్డులను కూడా పై అధికారులతో ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

# పేదల కడుపు నింపేందుకు సన్నబియ్యం పంపిణీ..

- గారిబోళ్ల ఆరోగ్యం,ఆత్మగౌరవం పెంచిన కాంగ్రెస్ సర్కార్..
- పేదలకు పెద్ద దిక్కుగా దేశానికి మార్గదర్శిగా తెలంగాణ...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం...
- కడుపు నిండా బువ్వ పెట్టిన రేవంత్‌ను నిండు మనసుతో ఆశీర్వదించాలి : నీలం మధు ముదిరాజ్
- ముత్తంగిలో దళితుల ఇంట్లో రేషన్ బియ్యంతో భోజనం...
- ఆప్యాయంగా భోజనం పెట్టిన దళిత సోదరుడు విఠల్ కుటుంబాని శాలువాతో సత్కరించిన నీలం..







**తెల్లాపూర్ :** పేదింటి బిడ్డలు పస్తులుండకుండా ప్రతి పెదోడి కడుపు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగిలో దళిత సోదరుడు సాదుల విఠల్ గారి ఇంట్లో రేషన్ సన్న బియ్యంతో వండిన భోజనం వారి కుటుంబసభ్యులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా సన్నబియ్యం పంపిణీ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలనపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి ఆ కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల ప్రజలు సానుకూలంగా సమాధానం చెప్పి ఇందిరమ్మ పాలన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ద్వారా గరీబోళ్ల కడుపు నింపడంతో వారికి ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు. సన్నబియ్యం పంపిణీతో సంపన్నులు తినే ఆహారాన్ని పేదలకు సైతం అందిస్తున్నామన్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీతో అన్నం తినలేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడేవారని మరొకపక్క దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి దళారుల దందాకు ఉపయోగపడేవన్నారు. అందుకే నిరంతరం పేదల సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద బిడ్డ కడుపు నింపాలనే తలంపుతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాలన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు పెద్దదిక్కుగా దేశానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని కొనియాడారు. అందుకు సన్న బియ్యం పంపిణీతో పాటు సబ్సిడీ ద్వారా 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్, పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను ఉదహరించారు.గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో దివాలా తీసిన తెలంగాణను ఒకవైపు గాడిలో పెడుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ సర్కార్ ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా పాలన కొనసాగిస్తుందన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని విడతలవారీగా అమలు చేసే విధంగా సర్కార్ ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతుందన్నారు. నిరంతరం పేదోడి సంక్షేమం కోసం ఆలోచిస్తు కడుపునిండా బువ్వ పెట్టి, వారి ఆర్థిక అభ్యున్నతికి సంక్షేమ పథకాల అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి ప్రభాకర్ రెడ్డి, ముత్తంగి మాజీ ఎంపీటీసీ గడ్డ యాదయ్య, నాయకులు తూర్పు శ్రీను,అశోక్,సన్నీ యాదవ్,శంకర్, దశరథ్, వెంకటేష్, శ్రీను,ప్రవీణ్, కాళిదాస్, రాజు,బాలరాజు, శ్రీకాంత్,యాదయ్య,శ్రీ రామ్, సోమేష్,సత్యా నారాయణ, దత్తు, నందు, కార్యకర్తలు, విఠల్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ని అడిగి తెలుసుకుంటున్న మహేష్ గౌడ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు నిన్న సాయంత్రం జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని , కూత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ని కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో వారు మహేష్ కుమార్ గౌడ్ తో పలు అంశాలపై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద పెరుగుతున్న నమ్మకాన్ని గుర్తు చేసుకొని హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ పరంగా చేయాల్సిన కార్యక్రమాలు , పార్టీ బలోపేతానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రణాళికలపై కూలంకషంగా చర్చించారు. అదేవిధంగా కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉంది కార్యకర్తలు, నాయకుల పరిస్థితి ఏమిటి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా అన్న ఆరా తీశారు, ఆ తరువాత నాయకులు కార్యకర్తలతో కలిసి భోజనం చేయడం జరిగింది. భోజనం చేస్తున్న సమయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం లక్షలాది పేద మధ్యతరగతి ప్రజల ఇంట్లో సంతోషాలు తెచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

## టీటీడీ గోశాల మాజీ డైరెక్టర్‌పై చర్యలు తప్పవు: బీఆర్ నాయుడు



**ఆంధ్రప్రదేశ్:** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు శనివారం తిరుపతిలో టీటీడీ గోసంరక్షణశాలను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో గోవుల గడ్డిని కూడా తినేశారు. "గోశాలలోని గోవులను ఒంగోలుకు తరలించి కమీషన్లకు అమ్మేశారని ఆయన మండిపడ్డారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి అక్రమాలు అన్నీఇన్నీ కావన్నారు. ఆయన బాగోతం బయటపడుతుందని రికార్డులు ఎత్తుకెళ్లారని విమర్శించారు. ఆయనపై కచ్చితంగా చర్యలు ఉంటాయి" అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు..

## నన్ను ఒక్కదాన్నే టార్గెట్ చేస్తున్నారా..!



HCU వివాదంలో Xలో పోస్టును రీపోస్ట్ చేసిన కేసులో విచారణకు హాజరైన స్మితా సబర్వాల్ ఈ పోస్ట్‌ను 2000 మందికి పైగా వ్యక్తులు షేర్ చేశారని మరి వారి మీద కూడా చర్యలు ఉంటాయా లేదా నన్ను ఒక్కదాన్నే టార్గెట్ చేస్తున్నారా అంటూ దానిపై స్పష్టత కోరిన స్మితా సబర్వాల్

## తెలంగాణ పోలీస్ వారి కీలక హెచ్చరిక




ఇటీవల జరిగిన కొన్ని అంశాల ఆధారంగా సోషల్ మీడియాపై తీవ్ర స్థాయిలోనే పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. 'సోష ల్ మీడియాలో పోస్టింగ్స్, రీ పోస్టింగ్స్ చేసేముందు జాగ్రత్త. వ్యక్తిత్వ హననం, ఇతరుల్ని కించపరిచేలా పోస్టులు చేస్తే చర్యలు తప్పవు. శ్రుతిమించిన చేష్టలపై నిఘా ఉంటుందని గ్రహించండి. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేసేటప్పుడు పరిణామాలనుఆలోచించండి'అంటూ తెలంగాణ పోలీస్ ట్వీట్ చేసింది.

తెలుగు-వెలుగు

ఆదివారం, 20 ఏప్రిల్ 2025





## కేటీఆర్ సంచలన నిర్ణయం

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికీ ఓటు వేయొద్దని బీఆర్ఎస్ నేతలను ఆయన ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

### మిషన్ భగీరత నీళ్లు రాక బోర్‌వెల్స్ చెడిపాయ్ చేతిపంపు నీకుమోయలేక నరకయాతన అనుభవిస్తున్న పెద్ద ధర్మారం గ్రామస్తులు



మంచిర్యాల జిల్లాలోని కసిపెట్ మండలంలోని పెద్ద ధర్మారం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక బోర్ వెల్ చెడిపోయ్ గత 20 రోజుల నుండి నరకయాతన అనుభవిస్తున్న పెద్ద ధర్మారం గ్రామస్తులు చేతి పంపే దిక్కు (మాకు) మా నిటి సమస్యను పట్టించుకోని కార్యదర్శి కసిపెట్ మండలంలోని కార్యదర్శి కి పెద్ద ధర్మారం గ్రామస్తు (చరవాణి) ద్వారా నీళ్ల సమస్యను చెప్పిన కూడా రేపు వస్తాను ఎల్లుండి వచ్చి చూస్తాను అని ప్రజలను మభ్యపెడుతున్న కార్యదర్శి వెంటనే మంచిర్యాల జిల్లా పై అధికారుల స్పందించి బోర్వెల్ని రిపేర్ చేసి మిషన్ భగీరథ నీళ్లు కూడా వచ్చేటట్టు చూడాలని పై అధికారులను వే డుకుంటున్న కసిపెట్ మండలంలోని పెద్ద ధర్మారం గ్రామస్తులు

## పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్

**కాటారం :** మండల డివిజన్ కేంద్రం లో గుడ్ ఫ్రైడే ఈస్టర్ సందర్భంగా "రన్ ప్రభువు 2000 సంవత్సరాలకు పూర్వము సిలువ వేయబడి మూడవ దినమున తిరిగి లేచిన సందర్భమును జ్ఞాపకం చేసుకుని ఏసుప్రభువు మరణమును గెలిచి తిరిగి లేచి తద్వారా మానవులకు పాపక్షమాపణ, శాంతి,నిత్యజీవన రక్షణ,సమాధానమును ప్రసాదించుటకు వచ్చిన దేవుడుగా నిరూపించుకున్నాడని,మరణ భయము అశాంతితో ఉన్న వారికి యేసు పునరుత్థానం నిరీక్షణను ఇస్తుందని కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ చెప్పారు. డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్, ఆదాము,బన్సిలాల్, ప్రకాష్,ఐజాక్, జీవరతన్నం, బ్రదర్ ప్రభుదాస్ మరియు ఆయా మండలాల పాస్టర్ల కమిటీ ప్రసిడెంట్, సంఘ పెద్దలు, క్రైస్తవ యూత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి: ఎమ్మెల్యే

**గోదావరిఖని: ఏప్రిల్ 19:** రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలకుర్తి, అంతర్గాం మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని కార్యకర్తల బాధ్యత అని సూచించారు. పేదల కోసం అందుబాటులో తెచ్చిన సన్న బియ్యం పథకం గురించి ప్రజలకు వివరించి, లబ్ధిదారులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం, అంతర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీపాదరావు 26 వర్ధంతి సందర్భంగ పుష్పగిరి కంటి ఆసుపత్రి ఉచిత చికిత్స శిబిరం

**కాటారం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఉచిత కంటి అద్దాల పంపిణీ ఏర్పాటు చేసి శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని వివిధ బ్యాచ్ లుగా విభజించి తీసుకువెళ్లి, అన్ని సౌకర్యాలకు అనుగుణంగా,చూసుకొని దగ్గరుండి ఆపరేషన్ చేయించి వారి ప్రాంతాలకు క్షేమంగా తీసుకువచ్చిన మంత్రి శ్రీధర్ బాబు లైజనింగ్ ఆఫీసర్ మహేంద్రనాథ్ యాదవ్.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



**రాయచోటి ఏప్రిల్ 19:-** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో "ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్" అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంకల్ప హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. అనంతనాగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఫస్ట్ ఎయిడ్ అనేది గాయపడిన లేదా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన వ్యక్తికి పూర్తి వైద్యసాయం అందే వరకు ప్రాథమికంగా ఇచ్చే చికిత్స. ఇది బాధితుని ప్రాణాలను రక్షించడానికి, స్థితిని నిలుపుకోవడానికి, మరింత ప్రమాదం నుంచి నివారించడానికి ఉపయోగపడుతుంది" అని వివరించారు. డాక్టర్ అనంతనాగ్ సిపిఆర్ కార్డియోపల్మనరీ రిసస్సిటేషన్) యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలు, మూర్ఛ, రక్తస్రావం, పాము లేదా పురుగు కాటులు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం ఎంత అవసరమో వివరించారు. "సిపిఆర్ చేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులకు సిపిఆర్ ప్రాక్టికల్ పద్ధతులు చూపించడమేకాకుండా, వారిచే చేయించి అవగాహన కల్పించారు. డాక్టర్ కె. అనంత నాగ్‌ను కళాశాల తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఇంతియాజ్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగ సభ్యులు గణేష్, హరినాథ, పావని పాల్గొన్నారు.

## నేడు దేవరకు...



**గాలివీడు ఏప్రిల్ 19:-** గాలివీడు మండలం, గోపనపల్లె గ్రామం పూజారివాండ్ల పల్లి లో తర తరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం ఏప్రిల్ 20న (ఆదివారం) పెడకంటి కాపులలో అతి పెద్ద గురువు దేవర, నల్లాబత్తుని వారి గురువు దేవర జరగనుంది. ఈ సందర్భంగా నల్లాబత్తుని వారి వంశస్థులు మాట్లాడుతూ, నల్లాబత్తుని వారి వంశ పారం పర్యంగా సంప్రదాయంబద్ధంగా వస్తున్న ఆచారం ప్రకారం నల్లాబత్తుని వారి వంశం లో గత గురువు దేవర (1986 నుండి, గత 40 సంవత్సరాలనుండి) పెళ్లైన ప్రతి ఒక్కరూ ఒక్క మేక పోతును గురువు దేవరకు ఇవ్వడం తప్పనిసరి, 40 సంవత్సరాల క్రితం( గతం లో 1986 జూన్ లో జరిగింది) తరువాత గురువు దేవర జరగనుండడంలో ఏప్రిల్ 20న (ఆదివారం) గోపనపల్లె గ్రామం, పూజారి వాండ్ల పల్లె లో పండుగ వాతావరణం నెలకొంది. 20-04-25 ఆదివారం ఉదయం 2 గంటల నుండి పూజాకార్యక్రమం, తదుపరి యాటలు నరక బడును ఉదయం 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభం ఈ కార్యక్రమానికి మండల ప్రజలు ప్రతి ఒక్కరు హాజరుకావాలని నల్లబత్తిన వారి కుటుంబం కోరారు

## కుటుంబ సాధికార సారధులను నియమించండి: మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు



**యాడికి, ఏప్రిల్ 19 :-** యాడికి మండలం పంచాయతీ పరిధిలోని గ్రామాల టిడిపి నాయకులకు కుటుంబ సాధికార సర్వే గురించి మండల కన్వీనర్ కార్యాలయంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు పరిమి సోమశేఖర్ నాయుడు హాజరయ్యారు. యాడికి మండలం కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ ఆధ్వర్యంలో యాడికి మేజర్ పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సర్వే గురించి నాయకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి వార్డుకు కుటుంబ సాధికార సారధులను ఆయా వార్డు నాయకులు నియమించాలని తెలిపారు. ఓటరు జాబితాలో ప్రతి 30 మందికి ఒకరిని నియమించాలన్నారు. సాధికార సారధికి తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకొని ఉండాలన్నారు. వారం లోపు సాధికార సర్వే పూర్తి చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమానికి యాడికి పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం నాయకులు రూపునేని రాజశేఖర్, నరసింహ చౌదరి,తిరంపురం నీలకంఠ, తాంద్ర విక్రమ్, మధురాజు, బొట్టు శేఖర్, నీలకంఠారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆదినారాయణ, సూర్యనారాయణ,పాండు, కూనా వెంకటస్వామి, పురుషోత్తం,పోలా రామాంజి, గడ్డం ప్రసాద్, డేవిడ్, హాజీ మస్తాన్, సెల్ పాయింట్ చాంద్ భాషా, ఫిరోజ్, చందు, వెంకటేష్, సుభాన్, దాసరి చంద్ర, పూల తోట చంద్ర, భాష అరుణమ్మ, పామిశెట్టి గోపి, రవి, మల్లికార్జున, తదితరులు హాజరయ్యారు.

## గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ రాయల చెరువు కార్యక్రమం

**యాడికి, ఏప్రిల్ 19:-** యాడికి మండలంస్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సెల్ఫోన్, షాపులు, టీవీ మెకానిక్స్, బోర్ మెకానిక్స్, మరియు ఇతర ఎలక్ట్రానిక్ రిపేర్ చేయు వారందరితో ఎలక్ట్రానిక్ వేస్ట్ గురించి మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ఎక్కడ అంటే ఎక్కడ పడడం వల్ల వాటి యొక్క దుష్ప్రభావాల గురించి తెలియజేయడమైనదిఎలక్ట్రానిక్ వేస్టేజ్ని బయట పడవేయకుండా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ కి అందించాలని కోరడమైనదిఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి అరుణ్ కుమార్, సచివాల సిబ్బంది స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది



## రైతుల పక్షాన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



**రాయచోటి ఏప్రిల్ 19 :-** అకాల గాలి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడుతుందనీ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం కొల్లావారిపల్లె, మిట్టమీద పల్లి, శవనవారి పల్లెలో దెబ్బతిన్న పంట పొలాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదని, రైతులకు అందించే నష్టపరిహారం ప్రభుత్వాదేశాల ప్రకారం అందుతుందని, అలాగే ఇన్సూరెన్స్ కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. చేతికొచ్చిన బిడ్డను కోల్పోతే తల్లిదండ్రులకు ఎంత బాధ కలుగుతుందో చేతికి వచ్చిన పంట నేలపాలైతే రైతుకు అంతే బాధ కలుగుతుందని, అటువంటి రైతు బాధ తెలిసిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం ఉందని, కావున నష్టపోయిన ప్రతి రైతు వెంటనే కోలుకునేలా ప్రభుత్వం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్ని అగ్రికల్చర్ అధికారి హెచ్ ఓ, గ్రామ సచివాలయ అధికారులు ముఖ్యంగా రైతులు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు

## అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మల్బార్ గోల్డ్, డైమండ్



**కడప ఏప్రిల్ 19:-** అక్షయ తృతీయ వేడుకలలో భాగంగా బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం తగ్గింపు కలదు. వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు అందిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షరతులు వర్తిస్తాయన్నారు. ప్రముఖ బంగారు వజ్రావరణాల వ్యక్రియ సంస్థ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోను మహిళలు పిలుపునిచ్చారు శనివారం కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ లో గల మలబార్ షో రూమ్ లో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించడం బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పండుగ ఆఫర్లను సగర్వంగా ప్రకటించిన ఈ సందర్భంగా మరింత చిరస్మినయంగా మార్చడానికి విలువ నమ్మకం శ్రేష్టతను అందించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తుంది. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లావదాయకంగా మార్చడానికి అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణ్యం మలబార్ గోల్డ్ డైమండ్స్ వినియోగదారులకు అందిస్తుందన్నారు. ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ డివైన్ అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద తన్విక అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది. భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో రూపొందించబడ్డాయన్నారు. ఈ పండుగ ఆఫర్ల గురించి గ్రూప్ చైర్మన్ శ్రీ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ కొత్త ఆభరణాల శుభదినముగా అక్షయ తృతీయ పర్వదినం అపారమైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది సాటిలేని విలువ కాలాతీతంగా డిజైన్లను అందించడం ద్వారా మలబార్ గోల్డ్ డైమండ్ వద్ద మా కస్టమర్లకు ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా రూపొందించాలని లక్ష్యంతో ఉన్నాం అన్నారు. భారతదేశంలో కేరళ రాష్ట్రంలోని కాలికట్ ప్రధాన కార్యాలయంతో 13 దేశాలు లలో 15 వ్యాపార విభాగాలను కలిగి ఉన్న మలబార్ గ్రూప్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఒక వ్యాపార సమ్మేళనం మలబార్కు వార్షిక రనోవర్ 6.2 బిలియన్ డాలర్ల ప్రపంచవ్యాప్తంగా 21 వేల మంది కంటే ఎక్కువమంది మేనేజ్మెంట్ నిపుణుల బృందాన్ని ఈ గ్రూపులో కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ప్రతినిధి లెసన్, ఇషాక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

**పులివెందుల ఏప్రిల్ 19:-** ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "ఇ- చెక్" అనగా 'ఇ- వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతులలో రీసైకిల్ చేయటం' అనే అంశం మీద కార్యక్రమం 19 ఏప్రిల్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపి, ఇ-వ్యర్థాల్లో లెడ్, మెర్క్యూరీ తదితర హానికర రసాయనాలు ఉంటాయి. వీటి వల్ల భూమి, నీరు, గాలి కలుషితమై ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనికి అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వం నేడు ఇ-చెక్ అనే అంశం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఉన్న బల్బులు, వైర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ గారు కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.



# 139వ మే డేను జయప్రదం చేయండి



దేవనకొండ ఏప్రిల్ 19:- ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మేడే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు ఎమ్.కృష్ణమూర్తి, ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఎస్.బడేసాహెబ్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టర్నింగ్ వద్ద గల ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బి.గంగన్న అధ్యక్షతన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి,ఆటో యూనియన్ జిల్లా నాయకులు బడే సాహేబ్ హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మే డే ను ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు అందరూ పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్,నరేష్, గోపాల్,లష్మణస్వామి, రామస్వామి,మల్లి, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హెూంగార్డు మృతి

**• సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**



**రాయచోటి ఏప్రిల్ 19:-** అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు 498 జి.శివకుమార్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు శివకుమార్ అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. సుండుపల్లి లో తన ఇంట్లో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు హెూంగార్డు శివకుమార్ మృతి పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హెూంగార్డు సిబ్బంది దురదృష్టకర రీతిలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.హెూంగార్డు శివకుమార్ మృతిపట్ల సుండుపల్లి ఎస్ఐ. యం.శ్రీనివాసులు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.అమరనాథ్ రెడ్డి, రాజంపేట సబ్ డివిజన్ హెూంగార్డు ఇంచార్జి,వి. లక్ష్మిరెడ్డి, పోలీసు సిబ్బంది, సహెూద్యోగులు విచారం వ్యక్తం చేసి సుండుపల్లి మండలం, కోడూరువాండ్లపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు ఉన్న ఆయన భౌతిక కాయానికి సంతాపం తెలిపి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి మనఃశాంతిని, మనోనిబ్బరాన్ని ప్రసాధించాలని భగవంతుణ్ణి వేడుకున్నారు. మృతునికి భార్య నవ్యసుధ, కుమారులు యోగేష్, ధనుష్ ఉన్నారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు హెూంగార్డు శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం 20 వేల రూపాయల నగదును ఆయన సతీమణి, నవ్యసుధ కి అందజేశారు

# జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాలు



**కర్నూలు ఏప్రిల్ 19:-** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, కర్నూలు మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్, కర్నూలు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మలా నగర్, కర్నూలు (అర్బన్) అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా సిడిపిఓ అనురాధ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ శిశువు జీవితంలోని మొదటి 1000 రోజుల పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను మరియు పోషణ్ ట్రాకర్ యొక్క ఉపయోగాన్ని తెలియజేశారు.క్షేత్ర ప్రచార సహాయకులు ఫణికుమార్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 2025 యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్‌ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకు వేయలని అన్నారు. వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. పోషణ పక్వాడాలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శన, గర్భవతులకు సీమంతాలు మరియు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు మరియు మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, ఏప్రిల్ 19:-** ఎలక్ట్రానిక్ వ్యర్థాల శాస్త్రీయ తొలగింపు పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా ఈ-వ్యర్థాల సేకరణ జరుగుతుందని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.శనివారం ఉదయం రాయచోటి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద "ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం" అనే కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన ర్యాలీ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం అనే థీమ్తో అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. అన్ని రకాల వ్యర్థాల తొలగింపు పై ప్రజల్లో అవగాహన ఉండాలని, ముఖ్యంగా ఈ శతాబ్దంలో ఎక్కువగా ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల శాస్త్రీయ తొలగింపు పై ప్రత్యేక అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

# శరభయ్యా యాదవ్ పీఠం తిరుమలలో ఏర్పాటు చేయాలి

**• ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమం**

**తిరుపతి ఏప్రిల్ 19:-** శ్రీ వెంకటేశ్వర స్వామి మొదటి దర్శన భాగ్యం కలిగిన సన్నిధి గొల్ల శరభయ్యా యాదవ్ విగ్రహాన్ని మరియు శరభయ్యా యాదవ్ పీఠం తిరుమలలో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన మొదటి బోర్డు సమావేశం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే విగ్రహ ప్రతిష్ట పీఠాన్ని ఏర్పాట్లకు చర్య తీసుకోగలరని రాష్ట్ర ప్రభుత్వానికి పత్రిక ముఖ్యంగా విజ్ఞప్తి చేస్తున్నాం యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కి మరియు కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లకి తిరుపతి వాసుదేవా యాదవ్ సేవా సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు అలాగే నేడు తిరుమలలో అన్నమయ్య వర్ధంతి జయంతులు తరిగొండ వెంగమాంబ కు స్థలం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంత ఆల్వారు కి ఆలయము మరియు మఠం అలాగే తిరుమల నంబి కి ఆలయము మఠము అలాగే




శ్రీవారితో పాచికలాడిన మహంతువారికి మఠము పూజా కార్యక్రమాలు ఆనవాయితీగా జరుగుతున్నాయి కానీ ఈ ప్రపంచానికి మొట్టమొదట వెంకటేశ్వర స్వామిని పుట్ట నుండి దేదీప్యమానంగా వెలిగే విధంగా చోళ రాజు వద్ద పశువుల కాపరిగా ఉంటూ శ్రీవారిని మొట్టమొదట బయటికి తీసుకు వచ్చినది శరభయ్య యాదవ్ గారు చరిత్ర ఆధారం కలిగిన మొదటి భక్తుడు శరభయ్య గారు వారి తర్వాతే శ్రీవారిని కొలిచిన వారే పైన ఉదహరించిన వారు కావున నిజమైన భక్తుడైన శరభయ్యా యాదవ్ కి విగ్రహాన్ని ఆవిష్కరించి పీఠం ఏర్పాటు చేసి భారత దేశంలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి న్యాయం చేయాలని అన్నారు స్వయాన ఈ జిల్లా వాసైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వాసుదేవా యాదవ్ సేవా సంఘం తరఫున మిక్కిలి వినమ్రతతో కోరుకుంటున్నాము మాకు జరిగిన అన్యాయానికి తగిన న్యాయం చేకూర్చి బీసీలలో మనోధైర్యాన్ని నింపుతారని కోరి ప్రార్థిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో సన్నిధి కిషోర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్ కోశాధికారి వెంకట రామచంద్ర యాదవ్ ఉపాధ్యక్షులు కట్టా జయరామ్ యాదవ్ ఉల్లిపాయల ముని మేఘనాధం యాదవ్ కార్యదర్శులు కుడితి సుబ్రహ్మణ్యం యాదవ్ చింతా రమేష్ యాదవ్ కార్యనిర్వహర్ కార్యదర్శి జల్లి తులసి యాదవ్ సంయుక్త కార్యదర్శి చింతాబరణి యాదవ్ సాంకేతిక సలహా బి లక్ష్మయ్య యాదవ్ పాల్గొన్నారు

# ఈ-వ్యర్థాల పునరుత్పత్తితోనే మానవ మనగడ

**• ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ల ఏర్పాటుకు చర్యలు: మంత్రి టి.జి భరత్**

**కర్నూలు ఏప్రిల్ 19:-** ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోబోతున్నామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రిక్ వస్తువుల ఆవశ్యకత కీలకంగా మారిందని, అయితే అవి మానవ మనుగడకు, పర్యావరణానికి అంతే హాని చేకూర్చిస్తాయని, వాటిని పునరుత్పత్తి ద్వారా పునర్వినియోగం చేసుకుంటునే మానవ మునగడ సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-చెక్ (ఎలక్ట్రిక్ వ్యర్థాలు పునర్వినియోగం) అంశంపై కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు మంత్రి టి.జి. భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు.ముందుగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం కౌన్సిల్ హాల్లో పారిశుద్ధ్య తనిఖీదారులు, శానిటేషన్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ-వేస్టేజ్



పోస్టర్లను ఆవిష్కరించి, హాజరైన సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ-వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, ఈ-చెక్ గ్రీన్ వాక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆశోక్ నగర్ కే.సి. కెనాల్ వద్ద పాకెట్ పార్క్ వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల అమరావతిలో ఓ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, వాటి ద్వారా ఆదాయం సమకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవి వచ్చేంత వరకు రెడ్యూస్ రియూజ్ రిసైక్లింగ్ సెంటర్లకు ఈ వ్యర్థాలను ప్రజలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలు ప్రతిబింబించేలా విజన్-2047 ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి, పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. ఎలక్ట్రిక్ వ్యర్థాల మానవాళికి, పర్యావరణానికి ముప్పు కలగనీయకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని, కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. కాలువల్లో, నదుల్లో వ్యర్థాలను వేయడం ద్వారా తిరిగి మానవాళిపైనే ప్రభావం చూపుతాయని, అటువంటి పొరపాట్లు చేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ హితం కోసం ప్రజలందరూ పాటు పడాలని కోరారు. ప్రతి నెల మూడో శనివారం, ఒక అంశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాలను నగరపాలక సంస్థకు అందిస్తేనే, మానవాళి మునుగడ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుం దన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, వైసిపి దొందు దొందే...

**• కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు హమీద్**

**కడప ఏప్రిల్ :- 19:** కడప కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ ఆదేశాల మేరకు శనివారం కడప నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులైన హమీద్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. అనంతరం నగర పార్టీ ఉపాధ్యక్షుడు హమీద్ మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి, బిజెపి రెండు పార్టీలు దొందు దొందే గత ఐదు సంవత్సరాలు వైసిపి, బీజేపీ తో కుమ్మక్కై కబ్జాలు భూ ధందాలు ముస్లిం మత గురువులపైనా కేసులు పెట్టి వారి పైన దాడులు చేసి మరెన్నో అరాచకాలు చేశారన్నారు. వీటన్నిటిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్,టిడిపి రెండు కుమ్మకైనరాని లేని పోనీ, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్స్ మీద అభండాలు వేస్తున్నారు. ఏ వైస్సార్సీపీ నాయకుని దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండి మీకు మేము సవాలు విసురుతున్నాము. వైస్సార్సీపీ నాయకులు రాజ్యాంగం, సెక్షన్లు, ఆర్టికల్స్ గురించి మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో ఉన్నపుడు



రాజ్యగం, సెక్షన్లు, ఆర్టికల్స్ గుర్తు రాలేదా? ముస్లింస్ గుర్తు రాలేదా?బీజేపీ కేంద్రంలో పరిపాలిస్తే, ఆంధ్రాలో బీజేపీ గా పరిపాలన కొనసాగించారు. బీజేపీ, వైసిపి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు ( సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్పిఆర్ ) ట్రిపుల్ తలాక్ బిల్లుకు కు మీరు మద్దతు ఇచ్చి బీజేపీ మెప్పు కోసం ముస్లిం మైనారిటీలకు ద్రోహం చేశారు. మీరు కూడా కాంగ్రెస్ నాయకుల గురించి మాట్లాడటం సరైనది కాదన్నారు.వైస్సార్సీపీ - బీజేపీ2 అనే దానికి సాక్ష్యం బీజేపీ ముస్లింలకు వ్యతిరేకంగా తెచ్చిన ప్రతి చట్టాని మీరు మద్దతు ఇచ్చారన్నారు. ఇప్పుడు కడపలో వైస్సార్సీపీ నాయకులని ఎవరో బీజేపీ నాయకులు ఎవరో అర్థం కావడం లేదన్నారు.బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్స్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చి టిడిపి పెద్ద తప్పు చేసింది. కచ్చితంగా కూటమి ప్రభుత్వానికి కడపలో ఆంధ్ర ప్రదేశ్ లో రాబోవు కాలంలో ఓటర్లు బుద్ధి చెబుతారు.వైస్సార్సీపీ నాయకులు ముసుగులో గుద్దులాట అంటూ కడప, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను మోసం చేస్తున్నారు. రాబోవు కార్పొరేషన్ ఎలక్షన్స్ లో కూడా బాగా బుద్ధి చెబుతారు. కడప కార్పొరేషన్ ఎలక్షన్స్ లో వైస్. షర్మిలా రెడ్డి, అఫ్జల్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేస్తాం.ఈ కార్యక్రమంలో నాయకులు 40 డివిజన్ ఇంచార్డ్ జోహర్ భాష, 43వ డివిజన్ ఇంచార్జ్ దినకర్ రెడ్డి , 36 డివిజన్ ఇంచార్జ్ బాజ్జి, 29వ డివిజన్ ఇంచార్జ్ ఆసిఫ్ ఖాన్, 7వ డివిజన్ ఇంచార్జ్ మైనారిటీ స్టేట్ సెక్రటరీ కమల్ భాషా పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**• సీతారాముల కళ్యాణం కమనీయం**

**రాయచోటి ఏప్రిల్ 19 :-** రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్ సందీప్ స్కూల్ దగ్గర సందీప్ నగర్ లో జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవం మరియు అన్నదానం కార్యక్రమానికి షబ్బీర్ ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రసాద్ బాబు మాట్లాడుతూ సీతారాముల కరుణా కటాక్షాలుతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు కి పూలమాల వేసి కండువా కప్పి తీర్థప్రసాదాలు పూజారి అందజేశారు.ఈ కార్యక్రమంలో పెరికల రెడ్డన్న, ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ సహదేవ, ఎర్ర శివ, శివ, శ్రీనివాసులు, చలపతి, లక్ష్మినారాయణ, బడిశెట్టి రవి, వాకా వాసు, మన్నేరు రామాంజనేయులు, బక్తాదులు పాల్గొన్నారు.



## లింగాలలో హైస్కూలు విద్యార్థులచే స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీ



**లింగాల ఏప్రిల్ 19:-** ప్రతినెలా మూడోశనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ,స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలభాగస్వామ్యంతో విజయ వంతం చేయాలని, లింగాల ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన , స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, పచ్చదనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది స్వచ్ఛా%శీ%ధ్రలో భాగంగా ఈనెలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల పరిశుభ్రత అనే ఇతివృత్తంతో చేపట్టిన ఈకార్యక్రమంలో ప్రభుత్వకార్యాలయాల్లో,పాఠశాలల్లో, ఇళ్లలో ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచి, దోమలుపెరగకుండా చూడడం, మొక్కలపెంపకాన్ని విస్తృతంగా చేపట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయడం ద్వారా మనఇంటినే కాకుండా,మొత్తం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛా%శీ%ధ్ర స్వప్నం సాకారం అవుతుందని, టెక్నాలజీ విస్తృతంగా పెరిగి పోతున్న ఈ తరుణంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలవల్ల సమీప భవిష్యత్తులో రేడియేషన్ పెరిగే ప్రమాదం ఉందని, స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈఅంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులు కోరారుఈకార్యక్రమంలో లింగాల ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లోకేశ్వరరావు, ఈ వో ఆర్ డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఉపాధిహామీ ఏపీవో గంగరాజు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండలకార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 30 నుండి ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలు



**రాజంపేట ఏప్రిల్ 19:-** రాజంపేట బ్రాహ్మణ అద్వైత సమితి వారి ఆధ్వర్యంలో రాజంపేట పాత పోలీసులైన వీధిలో ఉన్నటువంటి శంకర్ మఠంలో ఈనెల 30 నుండి మే 2వ తేదీ వరకు జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు అద్వైత సమితి కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది వల్లభరావు తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 30 వ తేదీ మే 1 ,2 , తేదీల్లో ఉదయం 5 .30 కు అభిషేక పూజలు వేదపారాయణం, శారదాంబికకు కుంకుమ పూజలతో పాటు ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా2 వతేది ఉదయం బ్రాహ్మణ వటువులకు ధర్మోపనయనాలు నిర్వహిస్థామన్నారు ధర్మోపనయనములు చేయించుకొనేవారు రూ.1000 లు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. బ్రాహ్మణ వటువులకు సాంప్రదాయమైన పంచపాత్రలు వస్త్రాలు అందచేస్తున్నట్లు తెలిపారు.అనంతరం జగద్గురు ఆది శంకరాచార్యులు శారదా మాత ఉత్సవ విగ్రహాలతో పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని వివరించారు .కావున భక్తాదులు అందరు విరివిగా పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ రాజంపేట లక్ష్యంగా ముందుకు సాగాలి: చమర్తి జగన్మోహన్ రాజు ప్రజలకు పిలుపు



**రాజంపేట ఏప్రిల్ 19:-** స్వచ్ఛ్ ఆంధ్ర పాటిస్తే ఆరోగ్యాంధ్ర సాధ్యమని అందుకోసం స్వచ్ఛ రాజంపేట దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ఎస్ రోడ్డు మీదుగా నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ స్వచంద్రా చేపడితే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని,అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచంద్రా స్వర్ణాంధ్ర ఆరోగ్యాంధ్ర ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని అనుసరించి , నివసించే పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయాలని తెలిపారు. చివరగా ప్రజలు, టిడిపి నాయకులు చేత స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రతోనే జమ్మలమడుగు స్వచ్ఛ మున్సిపాలిటీ సాధ్యం: మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి




**జమ్మలమడుగు ఏప్రిల్ 19:-** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ర్యాలీ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ మున్సిపాలిటీ కార్యక్రమం ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటిస్తేనే జమ్మలమడుగు మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా రూపు దిద్దుకుంటుందని,అందుకుప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి 3వ శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు,మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పాత ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వేస్ట్ వస్తువుల వల్ల ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణానికి కలిగే దుష్ప్రభాల గురించి ప్రజలకు వివాహ వివరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయ అడ్మిన్లు సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీ రిషి ఇయంయుపి స్కూల్ కరస్పాండెంట్ యువరాజ్



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 19:-** మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ సందర్భముగా కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ విద్యార్థుల చేత స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర స్లొగన్స్ ని తయారుచేసి ఓబులవారిపల్లె వీధులలో ర్యాలీని నిర్వహించడం జరిగినది అదేవిధంగా ఎం ఐ ఎస్ శంకర్ విద్యార్థులకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్లొగన్స్ ని చెప్పడం జరిగినది తర్వాత పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది తర్వాత విద్యార్థులతో కలిసి కరస్పాండెంట్ యువరాజ ఎం ఐ ఎస్ శంకర్ హెచ్ ఎం దామోదరవల్లి ఉపాధ్యాయులు విద్యార్థులు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర శుభ్రంగా ఉండు ఆరోగ్యంగా బ్రతుకు మన ఊరు మన బాధ్యత ప్రకృతిని రక్షించు మనం మారితే సమాజం మారుతుంది క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర మనం మారితేసమాజం మారుతుంది మన ఊరు మన బాధ్యత పరిశుభ్రత మన లక్ష్యం చెత్తను తగ్గించు ప్రకృతిని రక్షించు అనే స్లొగన్స్ చెబుతూ పురవీధులలో ర్యాలీని నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను నిర్వహించి శుభ్రతను పాటించాలని ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించడం వల్ల మనకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని తెలియజేయడం జరిగినది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరుగుతుందని మా పాఠశాల ఆవరణలో ఉండేటటువంటి చెత్త మొక్కలను పీకించి శుభ్రతను పాటించాలని విద్యార్థులకు సూచించడం జరిగినది

## స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో టీటీడీ అదనపు సి.హెచ్.వెంకయ్య చౌదరి



**తిరుమల ఏప్రిల్ 19:-** పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ (ఆఖరి మెట్టు) వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు.తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని,స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు.అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మీ, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి: పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట ఏప్రిల్ 19:-** పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని వ్య తిరేకిం చడం పేరుతో బెం గాల్ మొత్తం హిం సాకాం డలో కాలిపోతున్న తీరు, హిందువులను హింసిస్తున్న తీరు,జాతి వ్య తిరేక, హిం దూ వ్య తిరేక శక్తులకు తమ కుట్రలను ఎటువం టి అడ్డం కులులేకుం డా అమలు చేయడానికి స్వే చ్ఛ ఇస్తున్న తీరు చూస్తే బెం గాల్లో పరిస్థితి చాలా ఆం దోళనకరంగా ఉందని స్పష్టంగా అర్థం అవుతుందని చెప్పారు.ముర్షిదాబాద్లో ప్రారంభమైన ఈ భయం కరమైన హింస ఇప్పుడు బెంగాల్ అంతటా ప్రభుత్వ యంత్రాంగం అల్లర్ల ముందు నిష్క్రి యంగా మారడమే కాకుండా, చాలా చోట్ల వారికి సహాయకుడిగా లేదాప్రేరేపకుడిగా మారిందన్నారు. పరిస్థితి అదుపు తప్పక ముందే, కేంద్ర ప్రభుత్వం పరిపాలనను తన చేతుల్లోకి తీసుకోవాలన్నారు.దేశ వ్యతిరేక హిందూ వ్యతిరేక శక్తులు వారి దుశ్చర్యలకు కఠినం గా శిక్షించబడేలా చూసుకోవాలని ఇది పూర్తిగా రాజ్యాం గబద్ధమైన ప్రక్రియ అని తెలిపారు. దీని అర్థంవక్ఫ్ కేవలం ఒక సాకు మాత్రమేబీ ముర్షిదాబాద్ను హిందూ రహితంగా మార్చ డమే అసలు లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ మతోన్మా ద జిహాదీముఠా 200 కి పైగా హిం దువుల ఇళ్ళు మరియు వాణిజ్య దుకాణాలను దోచుకుని, తగలబెట్టింమ వందలాది మందిహిందువులను తీవ్రం గా గాయపరిచిందని ముగ్గురు పౌరులను దారుణం గా చంపిందని డజన్ల కొద్దీ మహిళలుకూడా అత్యా చారానికి గురయ్యా రని తెలిపారు. ఫలితంగా 500 కి పైగా హిం దూ కుటుంబాలు ముర్షిదాబాద్ నుం డి పారిపోవలసి వచ్చిందన్నారు.నేడు ఈ హింస ముర్షిదాబాద్ నుం డి మొత్తం బెం గాల్ వరకు వ్యా పిస్తోం ది. ఇప్పు డు ఇది బెం గాల్కే పరిమితం కాదు. కాబట్టిదేశ ప్రజలు వీటిని కోరుతున్నారు.కావున బెం గాల్లో వెం టనే రాష్ట్రపతి పాలన ఇదించి బెం గాల్ హిం సను NIA దర్యా ప్తు చేసి, దోషులను వెంటనే శిక్షించాలన్నారు..బెంగాల్లో శాంతిభద్రతల నియం త్రణను కేం ద్ర భద్రతా దళాలకు అప్ప గించాలని డిమాండ్ చేశారు బం గ్లాదేశ్ మరియు రోహిం గ్యా చొరబాటుదారులను గుర్తిం చి వారిని బహిష్క రించి, బెంగాల్, బం గ్లాదేశ్ మధ్య 450కిలోమీటర్ల సరిహద్దులో మమతా బెనర్జీ ఆపివేసిన వైర్లు వేసే పనిని వెం టనే ప్రారం భిం చాలని పేర్కొన్నారు. అప్పుడే దేశ సార్వ భౌమత్వా న్ని మరియు మత సామరస్యాన్ని కాపాడుకోవడానికి సాధ్యమవుతుందని తెలిపారు.



## పోలీసు స్టేషన్లలో "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్"

**కడప ఏప్రిల్ 19:-** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు, పరిసరాలలో "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సైలు, సి.ఐ లు, సిబ్బంది పాల్గొని ఆయా పోలీసు స్టేషన్లు, పరిసరాలను శుభ్రం చేశారుచీపుర్లు చేత పట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చి అక్కడి నుండీ తరలించారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. అంతేకాకుండా... పోలీసు స్టేషన్ల ఆవరణ, పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోశారు.

## రహదారి భద్రత పట్ల అవగాహన కలిగి ఉండటం అంటేజీవితం పట్ల, జీవించటం పట్ల అవగాహన కలిగి ఉన్నట్లే: కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జావెద్..



**కడప ఏప్రిల్ 19:-** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం కడప నగరంలోని నారాయణ కాలేజి లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జావెద్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలను అర్థం చేసుకొని జీవితం లో ఆచరించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలను గురించి వివరించారు. వాహనదారులు విధిగా హెల్మెట్ వాడటం వల్ల, ఎవరికి వారు తీసుకునే ఆత్మ రక్షణ అని అభివర్ణించారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

### - స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్



**కడప ఏప్రిల్ 19:** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలతో జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర " కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్ పేర్కొన్నారురాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు కడప నగరంలోని జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వయంగా డి.ఎస్పీ సుధాకర్ చీపురు పట్టి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా జీవించడంతో పాటు దైనందిన విధులు మరింత చురుగ్గా నిర్వహించవచ్చని డి.ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్. పురుషోత్తం రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు: ప్రముఖ పారిశ్రామికవేత కోలా ప్రసాద్



**పులివెందుల ఏప్రిల్ 19:-** అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు అని ప్రముఖ పారిశ్రామికవేత కోలా ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్రంలోని క్రైస్తవ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈస్టర్ పర్వదినాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని రాష్ట్ర ప్రజలు ఆ ప్రభువు ఆదేశించిన మార్గంలో నడవాలన్నారు రాష్ట్ర ప్రజలకు ఆ ప్రభువు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు 41 రోజు ఎంతో పవిత్ర మాసంగా కొలిచి ఉపవాసాలు ఉంటూ ఆ ప్రభువును ప్రార్థించుకోవడం నిర్వహించడం జరుగుతుంది క్రైస్తవ సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది అని పేర్కొన్నారు రాష్ట్ర మరియు పులివెందుల నియోజకవర్గం ప్రజలు లకు ఆ ప్రభు దీవెనలు ఉండాలని కోల ప్రసాద్ పేర్కొన్నారు

# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !



పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచి వేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷-ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షిదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావి స్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ము ందునుంచీ బుజ్జ గింపు రాజ కీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలస వచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ-వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

## అందుబాటులోకి శ్రీవారి సేవా టిక్కెట్లు



**హైదరాబాద్,ఏప్రిల్19**: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి సుప్రభాతం, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. శనివారం ఈ ఉదయం 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా టికెట్లు- అందుబాటులోకి వచ్చాయి. సేవలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు- పొందొచ్చు. ఇక, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల జులై నెల కోటాను సోమవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. జులై కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు ఏప్రిల్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత దర్శనం ఆదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటు-లోకి రానున్నాయి.

## ఉష్ణప్రణాళికలో తెలంగాణ చొరవ



ఏటా వేసవికాలం భారత వాతావరణ శాఖ వేడిగాలులు, వేడితరంగాల గురించి హెచ్చరించడం పరిపాటి. ఈ ఏడాది ఫిబ్రవరిలో నే ఈ హెచ్చరికలు ప్రారంభమ య్యాయి. ఈశాన్య, పశ్చిమ భారతంలోని కొన్ని ప్రాంతాల్లో వేసవి ప్రారంభానికి ముందే సాధారణం కంటే 3.1 5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉష్ణో గ్రతలు నమోదయ్యాయి. ఇక తూర్పు, దక్షిణ భారత దేశంలో రాబోయే రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు, వేడితరంగాల వాడి బాగా పెరుగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరిం చింది. అయితే ఈ ప్రమా దాన్ని ఎదుర్కోడానికి భారతదేశం ఎంతవరకు సంసిద్ధమ వుతుందన్నది ప్రశ్నా ర్థకం. అయితే దేశంలోని మిగతా రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా తెలంగాణ మాత్రం వడగాడ్పుల కార్యాచరణ ప్రణాళి కను అమలు చేయడానికి సంసిద్ధం కావడం హర్షించదగిన పరిణామం.



## ఆదాయం గోరంత.. వ్యయం కొండంత

నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి. మోడీ ప్రభుత్వ పాలనలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసరాలు ధరలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్దుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు.ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది.2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది. దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు.

# తమిళంలో వైద్య విద్యాకోర్సులు

### ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం వెల్లడి

**చెన్నై,ఏప్రిల్19:** త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇలీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సడయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. ఎగ్మోర్‌లోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రానికి ప్రజాదరణ పెరుగుతోందని, మదురై, సేలం, కోవై ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు- ఆయన తెలిపారు. తమిళ మీడియంలో ఎంబీబీఎస్ పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నదే సీఎం స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మూడేళ్ళ క్రితమే వైద్యవిద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను తమిళంలో తర్జుమా చేసే పక్రియను తమిళనాడు -టె-స్ట్‌బుక్స్ సొసైటీ- పూర్తిచేసిందని తెలిపారు. ఈ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో 7.5శాతం రిజర్వేషన్ కోటాలో చదువుకుని ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య విద్యార్థులు ఐదేళ్ళ పాటు- తమిళ మాధ్యమంలో చదవడంలో పలు సమస్యలున్నాయని, వాటిని సడలించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు- మంత్రి వివరించారు. ముదల్వర్ మెడికల్ షాపుల్లో మందులకు కొరత ఏర్పడినట్లు- మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమ న్నారు. రాష్ట్రంలో మరో ఆరు వైద్యవిద్యా కళాశాలలను కొత్తగా ఏర్పాటు- చేసేందుకు అనుమతి కోరుతూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోవున్న అన్ని వైద్యవిద్యా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారని, రాయపురం స్టాన్లీ వైద్య కళాశాలలో మాత్రమే ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయలేదన్నారు. అయినప్పటికీ మెడికోల సంక్షేమార్థం తాత్కాలిక ప్రిన్సిపాల్‌ను నియమించినట్లు తెలిపారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ నిర్వహణలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ అయిన వైద్యులు, నర్సుల పోస్టుల భర్తీకి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామంత్రి కేఎన్ నెహ్రూ చర్యలు చేపట్టారన్నారు.



# కొండాపురం గురుకులపాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ



**జమ్మలమడుగు ఏప్రిల్ 19:-** జమ్మలమడుగునియోజకవర్గం లోని కొండాపురం మండలం కొండాపురంలో వున్నగురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పై అధికారులు చర్యలు తీసు కోవడంలో ఎందుకు తాస్కారం చేస్తున్నారని డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఎల్లయ్యతెలిపారు. డివైఎఫ్ఐఆధ్వర్యంలో ఈ విషయంపైజమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ అధికారి నిజాముద్దీన్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఆమె భర్త పై అనేక ఆరోపణలు వస్తున్నాయని పైగా ఇద్దరిపైన కేసు నమోదు అయ్యిందని తెలిపారు.ఆరోపణలు,కేసులు కలిగిన వ్యక్తిని అక్కడే ప్రిన్సిపాల్ గా కొనసాగించడం లో ఆంతర్యమేమిటి అని ప్రశ్నించారు.ఆరోపణలు,కేసులు నమోదు కాబడిన వాళ్ళు అక్కడే ప్రిన్సిపాల్ గా వుంటే విద్యార్థులలో అభద్రతాభావం కలుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థినుల కలిగిన పాఠశాలల్లో ప్రిన్సిపాల్ భర్త క్వార్టర్స్ లో వున్నారని బహిరంగంగా విమర్శలు, ఆరోపణలు వినిపిస్తున్నాయనీ కొండాపురం ప్రజలు మాట్లాడు కుంటున్నారు.కావున ఇటువంటి వ్యక్తిని డిసిఓ ఆ పాఠశాల నుండి బదిలీ కూడా చేయకుండా వున్నారన్నారు తక్షణమే అధికారులు కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సభ్యులుగోవర్ధన్ పాల్గొన్నారు.

# తిమ్మాయపాలెంలో 80వ రామాలయాన్ని ప్రారంభించిన బత్యాలజి



**రాజంపేట ఏప్రిల్ 19:-** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ రాజంపేట నియోజవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు మన సొంత నిధులతో నిచిట్వేలు మండలం తిమ్మాయిపాలెం ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మించిన 80వ రామాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా గ్రామస్తులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ తిమ్మాయి పాలెం ఎస్ టి కాలనీ ప్రజలు తమ గ్రామంలో రామాలయం లేదని తమకు ఒక ఆలయాన్ని నిర్మించాలని తమ దృష్టికి తీసుకురావడంతో తాను స్పందించి ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ 80వ దేవాలయం పనులు ఆలస్యం కావడంతో ఓబులవారిపల్లి మండలం వై.కోట గ్రామ పంచాయతీ తిరుగుడుపల్లి హరిజనవాడలో నిర్మించిన 81వ దేవాలయం పనులు ముందుగా పూర్తయిపోవడంతో 80వ దేవాలయం కంటే 81వ దేవాలయం ముందుగా ప్రారంభించామని ఆయన మీడియాకు తెలిపారు. అడిగిన వెంటనేసొంత నిధులతో గ్రామంలో ఆలయాన్ని నిర్మించి ఆ ఆలయ ప్రారంభోత్సవానికి ఈరోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన బత్యాలకు గ్రామస్తులు మేళతాలలతో పూలు చల్లుతూ బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం ఆలయ ప్రారంభోత్సవం అనంతరం బత్యాలను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో స్థానాలు కేటాయించాలి

**● నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి**



**కడప ఏప్రిల్ 19 :-** రాజకీయంగా బలిజలకు న్యాయం జరగటం లేదని రాయల్ పీపుల ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ మండిపడ్డారు.కడప నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో రాయల్ పీపుల్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూదక్షిణ భారత దేశాన్ని ఏలిన శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించక పోవడాన్ని రాయల్ పీపుల్ ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బలిజలను రాష్ట్ర ప్రభు త్వం అవమానించిందన్నారు.దేశ వ్యాప్తంగా బలిజలు ఏకమైయి శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి ని ఏపీ లో అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.కూరల్లో కరివేపా కు లాగా బలిజలను ప్రస్తుత, గత ప్రభుత్వాలు వాడుకుంటున్నాయ న్నారు.బలిజ కాపు లను చైతన్య పరచడానికి రాయల్ పీపుల్ ఫ్రంట్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.వైసిపీ, బిజెపి, జనసేన, టీడీపీ బలి జలకు ఎలాన్యాయంచేస్తుందోచెప్పాలని మండిపడ్డారు.రాజకీయ పార్టీ ల్లో ఉన్న బలిజలు శాసనసభలో చర్చించి శ్రీ కృష్ణ దేవరాయలజయం తి ని అధికారికంగా ప్రకటించేలా కృషి చేయాలన్నారు. రాజకీయ పార్టీల్లో ఉన్న బలిజలు శాసనసభ్యులు చర్చించి శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా ప్రకటించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఐక్యవేదిక కన్వీనర్ సమతం రాము, పీపుల్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్ నందు పాలీసెట్ నమూనా పరీక్షలు



**పులివెందుల ఏప్రిల్ 19:-** పట్టణం లోని రవణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మాక్ పాలీసెట్ (నమూనా పరీక్షలు) ప్రారంభం చేశారు. ఈ నెల 25 న ఏపీ ఆర్ జేసీ, 30 న పాలీసెట్ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రవేశాలకు ప్రణాళిక ప్రకారం ఉచిత కోచింగ్ నందు శనివారం మాక్ పాలీసెట్ పరీక్షలు మొదలు పెట్టారు. ఈ పరీక్షలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని సీనియర్ విశ్రాంత అధ్యాపకులు రామసుబ్బారెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు మాట్లాడుతూ విద్యార్థుల లో పోటీ పరీక్షలలో ఉత్సాహం, అవగాహనా నింపేందు కోసం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే పలు రకాల నమూనా ప్రశ్న పత్రాలు తయారు చేసి ఈ నెల 28 వరకు ప్రతిరోజూ నమూనా పరీక్షలు నిర్వహించి అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది కావున విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఈ- వేస్ట్‌ను ఇవ్వండి - నగర అభివృద్ధికి సహకరించండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఏప్రిల్ 19:-** ప్రమాదకరమైన ఎలక్ట్రానిక్ వేస్ట్ తమకు అందజేసి నగర శుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా శనివారం ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు సాగిన ఈ ర్యాలీ ని కమిషనర్ ఎన్.మౌర్య, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, అధికారులు పాల్గొని ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జనవరి నెలలో పరిశుభ్రత - పచ్చదనం, ఫిబ్రవరి నెలలో వేర్వేరుగా చెత్త సేకరణ, మార్చిలో ప్లాస్టిక్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఏప్రిల్ నెలలో ఈ-వేస్ట్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రిక్ దుకాణాల వద్ద వేస్ట్ సేకరించామని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ సెంటర్ ను న్యూ బాలాజి కాలనీలోని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేశామని ఈ-వేస్ట్ ను అక్కడ ఇవ్వ వచ్చునని అన్నారు. అలాగే అన్ని సచివాలయాల వద్ద కూడా ఇవ్వవచ్చునని తెలిపారు. ఇలా సేకరించిన వేస్ట్ ను సురక్షితంగా రీ సైకిల్ చేస్తామని అన్నారు. ప్రజలు ఈ-వేస్ట్ ను మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి కూడా అందించవచ్చునని తెలిపారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. జన్మభూమి, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ వేస్ట్ వలన కాలుష్యం పెరుగుతోందని దీన్ని నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొంచించారని అన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణకు సహకరించాలని అన్నారు. స్వచ్ఛ తిరుపతి సాధనకు అందరూ సహకరించాలని అన్నారు. యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ మాట్లాడుతూ నగరం సుందరంగా, పరిశు భ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి బాధ్యత అన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్త గా వేరు చేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందించి నగర శుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ-వేస్ట్ అందించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోయినపల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**రాజంపేట ఏప్రిల్ 19:-** పండుగ వాతావారణం లో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు జరగడం సంతోషంగా ఉందని కొత్త బోయినపల్లె ఎస్.జె. యస్.యం జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ భారతి అన్నారు. శనివారం రాజంపేట మండలం కొత్త బోయినపల్లి హై స్కూల్ లో స్కూల్ డే నిర్వహించారు.ఈ విద్యా సంవత్సరం పాఠశాల ముగింపులో బాల బాలికలు విద్యా బోధనలో పాటూ ఇతర అంశాలలో ప్రతిభా పాటవాలు చూపించడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా గా క్లాస్ ఫస్ట్ లో నిలిచిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.యం.డి.షఫీ, శారద, శ్రీలత, పి.జనార్దన్, దండుసుబ్బారెడ్డి, కె.వి.రమణ నాయుడు,యన్. అమరావతి,ఏ.శివ ప్రసాద్,యస్. ప్రభాకర్ రావు, మజ్జారి చెన్న కేశవులు, పి.యల్. యన్.వి. ప్రసాద్ రావు,పి.డి.యం.ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి.శేషగిరి,దార్ల శ్రీనివాసులు ఆచారి,రాధా కృష్ణ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన ప్రయాణీకులతో వెళ్తున్న లగేజీ బొలేరోపై కేసు నమోదు

**● వాహనం సీజ్**



**అనంతపురం ఏప్రిల్ 19:-**రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం పట్టణం బళ్లారిమిట్ట ప్రాంతంలో కిక్కిరిసిన ప్రయాణీకులతో వెళ్తున్న లగేజీ బొలేరోపై సి.ఐ యువరాజు చర్యలు తీసుకున్నారు. శెట్టూరు ప్రాంతం నుండీ కళ్యాణదుర్గం పరిసరాలలోని పొలాల్లో పని చేయడం కోసం సదరు వాహనంలో సుమారు 40 మందికి పైగా కూలీలను తరలిస్తున్నట్లు సి.ఐ గుర్తించారు. వారందర్నీ కిందకు దింపి ప్రయాణీకుల ఆటోల్లో వెళ్లమని సూచించారు. కేసు నమోదు చేసి సదరు వాహనాన్ని సీజ్ చేశారు ఉపాధి కోసం కిక్కిరిసిన ప్రయాణం చేస్తే ప్రయాణికుల ప్రాణాలకే ప్రమాదం ఉపాధి కోసం కిక్కిరిసిన ప్రయాణం చేస్తే ప్రాణాలకే ప్రమాదమనే విషయాన్ని గుర్తెరగాలని కళ్యాణదుర్గం యు.పి.ఎస్ సి.ఐ యువరాజు పేర్కొన్నారు. లగేజీ తరలించే వాహనాలలో ప్రయాణించరాదని సూచించారు. ఎలాంటి అర్జంటు పనులున్నా... అవసరాలున్నా సేఫ్టీ ప్రయాణం ముఖ్యమని భావించాలన్నారు. లగేజీ తరలించే వాహనాలలో మనుష్యులను తీసికెళ్లడం... పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణీకులను తీసికెళ్లడం చట్ట విరుద్ధమన్నారు. ప్రతీ వాహనదారుడు రోడ్డు సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.



# తుంగభద్ర మండల సమాఖ్యలో, చలివేంద్రం ఏర్పాటు: ఏపియం,రామకృష్ణ

**బొమ్మనహల్ ఏప్రిల్ 19:-**మండల కేంద్రంలోని,తుంగభద్ర మండల సమైక్య కార్యాలయంలో వెలుగు మండల సమైక్య లీడర్ల, ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం కేంద్రాన్ని,మండల ఏపియం రామకృష్ణ,చేతుల మీదుగా ప్రారంభించారు,వారు మాట్లాడుతూ,జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు, పలు రకాల సమస్యలతో,మండల కార్యాలయానికి,విచ్చేయుచున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎండ కాలం,కావస్తున్న, సందర్భంగా,భానుడి,ప్రభావం ఎక్కువ ఉండటంతో, ప్రజలు దాహం తీర్చే విషయంలో దృష్టిలో ఉంచుకొని,ఇ యొక్క మంచినీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, మండల సమైక్య ప్రతినిధులు, సిసిలు,అకౌంటెంట్,వివోఏ లు, పాల్గొన్నారు,

# చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్**



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 19:-** శనివారం సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద ఆయన చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదల పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ నిరంతరయంగా ప్రతి శనివారం పేదలకు అన్నదాన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన వివరించారు. ఇందులో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకొని పేదలకు అన్నదానం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరయంగా చేపడుతున్నామని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్దఅన్నదాన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, జయచంద్రయాదవ్, నల్లం రవిశంకర్, డ్రైవర్ బాషా, నేలటూరి దస్తగిరి, సునీల్, గోపవరం సుబ్బరాయుడు, హరీష్, రవి పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద సమయంలో తాపల ద్వారానే దిగాలని, లిఫ్ట్ వాడరాదు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 19:-** అగ్నిప్రమాద సమయంలో తాపల ద్వారానే దిగాలని, లిఫ్ట్ వాడరాదని అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు. శనివారం ఆరవ రోజు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక హారిక హాస్పిటల్ నందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది కి, ప్రజలకు ఏ,బి, సి, డి క్లాస్ అగ్ని ప్రమాదాల గురించి తెలిపి, వాటర్ టైప్ ఎక్సిటింగ్ మిషన్, ఫోం టైప్ ఎక్సిటింగ్ మిషన్, ట్రై కెమికల్ పౌడర్ ఎక్సిటింగ్ మిషన్, కార్బన్ డైయాక్సైడ్ ఎక్సిటింగ్ మిషన్ పనిచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ రఘునాథ్ మాట్లాడుతూ ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే బయటికి వెళ్లడమే కాకుండా, మంటలు ఆర్పే యత్నం చేయాలని, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అగ్నిప్రమాద సమయంలో తాపల ద్వారానే దిగాలని, లిఫ్ట్ వాడ రాదని సూచించారు. ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న సమంత

**● శుభం చిత్రబృందంతో కలిసి రాక**



స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

# అనుష్కప్రభాస్‌ల జంట ఫోటోలు



**● ఎఐతో రూపొందించినట్లు ప్రచారం**

ప్రభాస్- అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు- వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు- తెలుస్తుంది.

# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

**● దానిపై అంతగా ఆసక్తి కూడా లేదు**

**● థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో నటి త్రిష కామెంట్స్**

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు- చెప్పారు.పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.







# ఓటిటిలోకి రానున్న మ్యాడ్‌స్క్వేర్

ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.

# మద్యం మత్తులో కారు డ్రైవ్

**● బాబీ సింహా డ్రైవర్ అరెస్ట్**

జాతీయ అవార్డు గ్రహీత, తమిళ నటు-డు బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. బాబీ సింహా డ్రైవర్ మద్యం సేవించి అతి వేగంతో కారు నడపడంతో నియంత్రణ తప్పి వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలు కాగా.. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి కారు నడపడంతో పాటు- అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైనందుకు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ప్రమాదం ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా జరిగింది. ఈ సమయంలో బాబీ సింహా కారులో లేరు. చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రైవర్ పుష్పరాజ్ మద్యం మత్తులో ఉండి.. అతివేగం కారణంగా కారు నియంత్రణ కోల్పోయి మూడు మోటార్‌సైకిళ్లు, రెండు ఆటోరిక్షాలు, ఒక కారును ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో మోటార్ సైకిళ్లపై ఉన్న నలుగురు గాయపడ్డారని.. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు





**● అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం**

సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా -ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656